







గ్రిడ్ అనుసంధానంపై.. అధ్యయనం

30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లల పరిధిలోని పట్టణాలు వేగంగా విస్తరిస్తున్నాయి. జనాభాతో పాటు అవసరాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో రానున్న 30 ఏళ్ల వరకు తాగు నీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించారు. ఉదాహరణకు నరసరావుపేటలో రోజుకు ప్రస్తుతం 22 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నారు. రానున్న 30 ఏళ్లకు మరో 15 ఎంఎల్‌డీ నీరు అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఇలా 37 ఎంఎల్‌డీ నీటి అవసరం ఉండటంతో ఆ మేరకు పైపులైన్లను నరసరావుపేటకు అనుసంధానం చేస్తారు. ఇదే తరహాలో గుంటూరు కార్పొరేషన్ సహా మూడు జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో ఏ మేరకు నీటి అవసరమో ప్రాథమికంగా గుర్తించారు. నీటి సరఫరా, పైపులైన్ సామర్థ్యం పరిగణనలోకి తీసుకుని గ్రిడ్ వ్యయ అంచనాలు రూపొందిస్తారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పల్లెలు, పట్టణాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటి వరకు వాటర్ గ్రిడ్ పల్లెలకే పరిమితం కాగా దానిని మున్సిపాలిటీలకు కూడా అనుసంధానం చేసేందుకు కసరత్తు చేస్తోంది. రూ.1,200 కోట్ల వ్యయం కాగల తొలివిడత పనులకు గ్రామీణ నీటిసరఫరా శాఖ టెండర్లు నిర్వహించి పల్నాడు జిల్లా పరిధిలోని 10 మండలాల్లోని అన్ని గ్రామాలకు రక్షిత నీరు అందించేందుకు సమాయత్తమైంది. ఈ తరుణంలో ప్రభుత్వం కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. పల్లెలతో పాటు పట్టణాల్లో రక్షిత నీటి పథకాలను వాటర్ గ్రిడ్‌కు అనుసంధానం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ శాఖలను ఆదేశించింది. ఈ క్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్లు సోమవారం గుంటూరులో భేటీ (మిగతా 8వ పేజీలో)

పల్లెలు.. పట్టణాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ తాగునీటికి అవస్థలే. కొన్ని ప్రాంతాల్లో అయితే ఫ్లోరైడ్ సమస్య.. వీటన్నింటికీ చెక్ చెప్పేలా.. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా.. సురక్షిత నీటిని కుళాయిల ద్వారా ఇంటింటికీ సరఫరా చేసేలా.. వాటర్ గ్రిడ్‌ను మున్సిపాలిటీలకూ అనుసంధానం చేయనున్నారు. ఇప్పటి వరకు వాటర్‌గ్రిడ్ పల్లెలకే పరిమితం కాగా దానిని మున్సిపాలిటీలకు అనుసంధానం చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో అనుసంధానంపై అధ్యయనానికి ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు సోమవారం గుంటూరులో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో వాటర్ గ్రిడ్‌కు తుదిరూపు ఇవ్వనున్నారు. రానున్న 30 ఏళ్ల వరకు తాగు నీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించి నివేదికలను ప్రభుత్వానికి అందించనున్నారు.

- అమృత్ 2.0 పనులూ వాటర్ గ్రిడ్‌లోకి..
- పురాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- ప్రణాళికలు సిద్ధం చేసిన కూటమి ప్రభుత్వం
- రేపు గుంటూరులో పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ల భేటీ
- వారంలో వాటర్ గ్రిడ్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- గ్రిడ్‌కు అమృత్ 2.0 జలజీవన్ మిషన్ నుంచి నిధులు



మునిసిపాలిటీల వారీగా అమృత్ పథకంలో చేపట్టే పనులకు వ్యయం అంచనా వివరాలు..

మునిసిపాలిటీ	వ్యయం అంచనా రూ కోట్లలో
పల్నాడు జిల్లా..	
నరసరావుపేట	23.82
చిలకలూరిపేట	116.80
వినుకొండ	29.57
దాచేపల్లి	6.11
పిడుగురాళ్ల	24.77
గురజాల	3.17
మాచర్ల	37.53
గుంటూరు జిల్లా..	
గుంటూరు	363.23
మంగళగిరి, తాడేపల్లి	60.63
తెనాలి	2.25
పొన్నూరు	19.06
బాపట్ల జిల్లా..	
చీరాల	31.43
బాపట్ల	23.38
రేపల్లె	41.64

గ్రిడ్ నిర్మాణం.. గ్రావిటీ ద్వారా సరఫరా

రక్షిత తాగునీటిని అందించడమే వాటర్ గ్రిడ్ లక్ష్యం. చాలా గ్రామాల్లో తాగునీటి పథకాలు బోరు నీటిపై ఆధారపడ్డాయి. బోరు నీటిని వినియోగించరాదని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో గ్రామాలకు, పట్టణాలకు నాగార్జున సాగర్ నుంచి కృష్ణా జలాలను సరఫరా చేసే విధంగా వాటర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టారు. సాగర్ వద్ద నీటి శుద్ధి ప్లాంట్‌ను నిర్మించి పైపులైన్ల ద్వారా నీటిని గ్రామాలకు సరఫరా చేయాలని గ్రిడ్‌ను రూపకల్పన చేశారు. అయితే ప్రస్తుతం గ్రిడ్‌ను మున్సిపాలిటీలకూ అనుసంధానం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలకు పైపులైన్ నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. సాగర్ నుంచి కారంపూడి వరకు ప్రధాన పైపులైన్ నిర్మించి అక్కడ వినుకొండ, నరసరావుపేట, పిడుగురాళ్ల వైపునకు పైపులైన్లు ఏర్పాటు చేస్తారు. ఇలా ప్రతి పట్టణానికి, గ్రామాలకు పైపులైన్లను అనుసంధానం చేస్తారు. దీంతో ప్రత్యేకంగా చెరువుల్లో తాగునీటిని నిల్వ చేసే అవసరం ఉండదు. పైపులైన్ ద్వారా నేరుగా ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని ఎక్కిస్తారు. ఆ ట్యాంకు నుంచి డిస్ట్రిబ్యూషన్ లైన్ల ద్వారా ఇంటింటికి నీటిని సరఫరా చేస్తారు. దీని వల్ల వేసవిలో కూడా తాగు నీటి ఇబ్బందులు ఉండవు. పుష్కలంగా తాగునీటి సరఫరాకు వాటర్‌గ్రిడ్ దోహదపడు తుంది. ఈ బృహత్తర పథకానికి కూటమి ప్రభుత్వం నడుంకట్టింది. గ్రావిటీపై నీటి సరఫరా చేయవచ్చని ఇంజనీర్లు చెబుతున్నారు.





పోషణ.. అంతంతే

- 72 శాతం మందికే పోషకాహారం
- ధర పెరిగిందని కోడిగుడ్లలో కోత
- అంగన్వాడీలకు అరకొరగా సరుకులు
- సరుకులు అందక లబ్ధిదారులు ఇబ్బందులు

(గుంటూరు -ఆంధ్రజ్యోతి)

మంగళగిరిలోని అంగన్వాడీ కేంద్రానికి కోడిగుడ్లు తక్కువగా వచ్చాయి. ఒక్కో లబ్ధిదారుకు నెలకు 25 గుడ్లు చొప్పున ఇవ్వాల్సి ఉండగా తక్కువ సంఖ్యలో గుడ్లు రావడంతో వచ్చినవాటినే సరిపుచ్చి సిబ్బంది చేతులెత్తేశారు. కందిపప్పు, బియ్యం కూడా తక్కువగా రావడంతో వాటినే సర్దుబాటు చేయాల్సి వచ్చింది.

గుంటూరులోని ఓ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఇచ్చే బాలామృతం తక్కువగా వచ్చింది. మిగిలినవారికి, కొత్తగా చేరిన వారికి బాలామృతం అందలేదు.

.. ఇది ఏదో ఒక్క అంగన్వాడీ కేంద్రంలో సమస్య అనుకుంటే పొరపాటే. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలన్నింటిలోనూ ఇదే పరిస్థితి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పోషణ ప్రక్రియ నెలనెలా నీరసించిపోతోంది. ఐసీడీఎస్ లెక్కలు చూస్తే గత కొన్ని నెలలుగా మూడు జిల్లాల్లోని అంగన్వాడీ లబ్ధిదారుల్లో 72 శాతం మందికి మాత్రమే పోషకాహారం అందుతుందని తెలుస్తోంది. వైసీపీ హయాంలో దెబ్బతిన్న పోషణ వ్యవస్థ కూటమి ప్రభుత్వం రాకతో ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందనుకుని లబ్ధిదారులు భావిస్తున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే తిరిగి పాత సమస్యలే తలెత్తుతుండడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది.

● ఈ- కేవైసీతో అందకుండా పోతున్న బాలామృతం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ- కేవైసీ విధానంతో చిన్నారులకు బాలామృతం అందకుండా పోతోంది. చిన్నారులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఆధార్ వంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో చిన్నారులకు ఈ-కేవైసీ జరగడం లేదు. దీంతో వారికి బాలామృతం అందకుండానే పోతోంది. ఒక వేళ ఈ కేవైసీ పూర్తయినా అది ప్రతి నెలా 20 లోపే చేయాలి. అలా నమోదైతేనే ఆ మరుసటి నెలలో చిన్నారికి బాలామృతం అందుతుంది. లేదంటే మరో నెల వేచి చూడాల్సిందే. అలా ప్రతి నెలా 20 నుంచి 25 శాతం మందికి బాలామృతం అందడం లేదని తెలుస్తోంది. సగటున ఒక్కో అంగన్వాడీ కేంద్రంలో 50 మంది చిన్నారులు ఉంటే, 38 బాలామృతం ప్యాకెట్లు మాత్రమే వస్తున్నాయని సిబ్బంది చెబుతున్నారు. గతంలో ఏ నెలకి ఆ నెల అంగన్వాడీ (మిగతా 8వ పేజీలో)

● యాప్ ట్రాకింగ్‌తో.. అరకొర సరుకులు

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 5,339 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో మూడున్నర లక్షల మంది మహిళలు, 1.50 లక్షల మంది చిన్నారులు పోషణ పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం యాప్ ద్వారా పోషణను అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం బాల సంజీవని, ఎఫ్ఆర్ఎస్ ద్వారా పోషణ అందిస్తోంది. ఆయా యాప్‌లలో నమోదైన వారికి మాత్రమే ప్రతి నెలా పోషణ అందుతుంది. ప్రతి నెలా 20 నుంచి 25వ తేదీ లోపు నమోదు కాని పక్షంలో రెండో నెల నుంచి వారికి పోషణ సరఫరా అవుతుంది. సాధారణంగా బాలింతలు, గర్భిణులు విశ్రాంతి కోసం, సంప్రదాయం ప్రకారం పుట్టిళ్లకు వెళుతుంటారు. అలా వెళ్లిన సందర్భంలో వారికి అక్కడ సమీపంలో ఉన్న అంగన్వాడీల్లో పోషణ పొందే అవకాశం ఉంటుంది. గతంలో వారి పేర్లు రిజిష్టర్లో నమోదు చేసుకుని వెంటనే బాల సంజీవని, రాగిపిండి, చిక్కీలు, అటుకులు, ఎండు ఖర్జూరం అందించేవారు. తాజా విధానం ప్రకారం వారు పుట్టింటికి వెళ్లినా, అక్కడి నుంచి తమ ఇంటికి తిరిగి వచ్చిన సందర్భాల్లో ఆయా అంగన్వాడీల్లోని యాప్‌లలో నమోదైన మరుసటి నెల నుంచి మాత్రమే సరుకులు అందుతాయి. ఈ విధానంతో అనేకమంది మహిళలు, చిన్నారులు నష్టపోతున్నారు.



షేర్ ధనం పది శాతం.. వడ్డీ భారం

సహకార పరపతి సంఘాల్లో రైతులకు దీర్ఘకాలిక రుణాలు, క్యాష్ క్రెడిట్, పంట రుణాలు ఇస్తున్నారు. వీటిలో పంట రుణం కింద రూ.3 లక్షలు, దీర్ఘకాలిక రుణాల కింద రూ.10 లక్షలు ఇస్తున్నారు. తీసుకున్న రుణంలో 10 శాతం షేర్ ధనం కింద సహకార బ్యాంకు మినహాయించుకుంటుంది. ఉదాహరణకు రైతు రూ.10 లక్షలు దీర్ఘకాలిక రుణం తీసుకుంటే రూ.లక్ష వరకు షేర్ ధనం కింద మినహాయిస్తారు. బ్యాంకు మినహాయించిన రూ.లక్షకు కూడా రైతే వడ్డీ చెల్లించాలి.

సహకారం మాకొద్దు

జగన్ ప్రభుత్వం వచ్చాక అదనపు ఫీజులు మోత

- సొసైటీలకు రైతులు గుడ్‌బై
- ఖాతాలు రద్దు చేసుకుంటోన్న వైనం
- మోయలేని భారంగా సహకార రుణాలు
- జీవో 472కు విరుద్ధంగా పెద్దఎత్తున వసూళ్లు

(గుంటూరు సిటీ - ఆంధ్రజ్యోతి)

స్టాంపు డ్యూటీ రూ.1500.. బాండ్‌కు రూ.1500.. రూ.3 లక్షల రుణానికి రూ.30 వేలు షేర్ ధనం.. రుణం రద్దు కోసం రూ.4500 చెల్లింపు.. ఇవి కాక రుణం కోసం బ్యాంకుల చుట్టూ పలుసార్లు తిరుగుడు.. ఆ పత్రాలు.. ఈ పత్రాల వ్యయం అదనం.. ఇదీ సహకార సంఘాల్లో రుణం తీసుకునే రైతులపై పడుతున్న భారం. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులకు రక్షణ కోసం ఏర్పాటైన సహకార సంఘాలు అందుకు పూర్తి విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రుణాలకు పడే భారాన్ని భరించలేక సహకార సంఘాలకు రైతులు గుడ్‌బై చెప్పేస్తున్నారు. పెదకాకాని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) నుంచి సుమారు 80 మంది రైతులు ఏకకాలంలో వైదొలగారు. అంతేగాక అక్కడ ఉన్న రుణ ఖాతాలను కూడా రద్దు చేసుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 167 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి పెద్దసంఖ్యలో రైతులు ఆకస్మికంగా బయటకు వెళ్లిపోయారు. నాలుగైదేళ్లుగా ఈ సంఖ్య క్రమేపీ పెరుగుతూ వస్తుంది. ఇందుకు కారణంపై ఆరా తీస్తే.. గతంలో ఎన్నలూ లేనివిధంగా సొసైటీల్లో రైతులకు ఇచ్చే రుణాలపై ఎడాపెడా ఫీజులు వసూలు చేయడమేనని తెలుస్తోంది. వ్యవసాయ రుణాల మంజూరు సమయంలో స్టాంపు డ్యూటీ, బాండ్, షేర్ ధనం ఇలా వివిధ రకాల పేర్లతో రైతుపై అదనపు భారాన్ని మోపడమే ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. గత వైసీపీ ప్రభుత్వంలో వసూళ్ల పర్వానికి తెరలేవగా కూటమి ప్రభుత్వంలోనూ అది కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో రుణాల నిమిత్తం చెల్లించే ఫీజుల భారాన్ని మోయలేక రైతులు సొసైటీలకు గుడ్‌బై చెప్పేస్తున్నారు. వందల సంఖ్యలో రైతులు ఖాతాలు రద్దు చేసుకుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల మనుగడ కష్టమేనని పలువురు అంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇప్పటికే 60 సహకార పరపతి సంఘాలు తీవ్ర నష్టాల్లో ఉన్నాయి. ఒకేసారి వందలాది మంది రైతులు బయటకు వెళ్తే మిగిలిన సొసైటీలు కూడా అదే బాట పట్టాల్సి వస్తుంది.

రైతుపై భారం తగ్గించాలి



సహకార పరపతి సంఘాల్లో రుణాలు పొందడానికి రైతులు చాలా భారం భరిస్తున్న మాట వాస్తవమే. ఇప్పటికైనా రైతులపై పడే భారాన్ని తగ్గిస్తే బాగుం టుంది. దానివల్ల సొసైటీల మనుగడకు కూడా ఇబ్బంది కలగదు. రైతులు బయటకు వెళ్లిపోతే ఇబ్బందులకు దారి తీస్తుంది.

- మువ్వా వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు, సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్

జీవోకు జగన్ పాతర

సహకార పరపతి సంఘాల ద్వారా రైతులు తీసుకునే రుణాలకు స్టాంపు డ్యూటీ వసూలు చేయవద్దని 1982లో జీవో 472ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ జీవోను అమలు చేస్తూ వచ్చాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత జీవోకు పాతర పడింది. సహకార సంఘాల ద్వారా రైతులు తీసుకునే రుణాలకు 0.5 శాతం స్టాంపు డ్యూటీ వసూలు చేయడం ప్రారంభించారు. రూ.3 లక్షల రుణానికి రూ.1500 వరకు చలానా కట్టిస్తున్నారు. గతంలో రుణం పొందేందుకు అవసరమైన బాండ్‌కు కూడా ఏవిధమైన ఫీజు వసూలు చేయలేదు. వైసీపీ ప్రభుత్వం బాండ్‌కు రూ.1500 ఫీజుగా నిర్ణయించింది. సహకార సంఘాల్లో రైతులు తీసుకున్న రుణాన్ని రద్దు చేసుకునే సమయంలో కూడా ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. రుణాన్ని రద్దు చేసే సమయంలో రూ.4500 వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని సంఘాల్లో అయితే అంతకంటే ఎక్కువే ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని విధాలా ఖర్చులు ఉండటం వల్ల రైతుపై ఎక్కువ భారం పడుతుంది. ఫీజులు, ఇతర ఖర్చులను లెక్కేస్తే తీసుకున్న రుణానికి వడ్డీ ఎక్కువగానే పడుతున్నట్లు అర్థం అవుతుంది.

అనర్హులెవరు.. అమ్ముకున్నదెవరు?

- జగనన్న కాలనీ లేఅవుట్లలో అక్రమాలపై ఆరా
- 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ప్రభుత్వం
- క్షేత్రస్థాయిలో జాబితాలను జల్లెడ పడుతున్న అధికారులు

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

పేదలకు స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించడమే తమ ఉద్దేశమని ప్రగల్భాలతో ప్రతి దశలోనూ నాటి జగన్ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో దోపిడీకి తెరతీసింది. స్థలాల సేకరణ నుంచి లబ్ధిదారుల ఎంపిక వరకు ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విమర్శలు, ప్రతిపక్షాల ఆందోళనలను నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. అర్హత ఉండి గూడు లేని పేదలకు అరకొరగానే లబ్ధిచేకూర్చిన గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో కూడా అక్రమాలకు తెరతీసింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఈ అక్రమాలపై కొరడా ఝుళిపించడానికి కార్యాచరణ రూపొందించింది. దీనికి సంబంధించి కలెక్టర్లకు సీసీఎల్ఏ నాలుగు రోజుల క్రితమే ఆదేశాలు జారీ చేసింది. లే అవుట్లలో ఎంతమందికి పట్టాలిచ్చారు, వారిలో అర్హులెవరు, అనర్హులెవరు, ఇళ్లు నిర్మించుకున్నారా లేదా, ఎవరైనా అమ్ముకున్నారా అన్న వివరాలతో పాటు భూ సేకరణకు పెట్టిన ఖర్చులపై నివేదికను ఈ నెల 25లోగా అందించాలని సీసీఎల్ఏ కమిషనర్ ఆదేశించారు. దీంతో తహసీల్దార్ల పర్యవేక్షణలో మండల పరిధిలో రెవెన్యూ సిబ్బంది రంగంలోకి దిగి పరిశీలన చేపడుతున్నారు.

ఇళ్ల స్థలాల లెక్క ఇలా..

గుంటూరు జిల్లా పరిధిలో 247 లే అవుట్లలో 63,000 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థలాల్లో ఇప్పటి వరకు 30 శాతం మంది ఇళ్లు కట్టుకోకపోగా, దాదాపు 20 శాతం మంది స్థలాలను అమ్ముకున్నట్లు క్షేత్రస్థాయి గణాంకాలు చెబుతున్నాయి. లబ్ధిదారుల్లో సగం మంది మాత్రమే అర్హులని, మిగిలిన వారంతా కూడా వైసీపీ నేతలు చెప్పినవారికి, లేదా వారి బినామీలు లబ్ధి పొందినట్లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. సీసీఎల్ఏ ఆదేశాలతో లబ్ధిదారుల జాబితాను వడపోత పట్టే కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. పేదలే స్థలం పొంది ఇల్లు కట్టుకోలేక అమ్ముకుని ఉంటే వారికి మినహాయింపు ఇచ్చే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. అలా కాకుండా వైసీపీ నేతల పలుకుబడితో ఏ అర్హత లేకపోయినా పట్టా పొందడం, వాటిని అమ్ముకున్న వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో ఆ సమయంలో రెవెన్యూ విభాగంలో కీలకంగా వ్యవహరించిన అధికారులతో పాటు అవకతవకలకు సూత్రధారులుగా వ్యవహరించిన వైసీపీ నేతల గుండెల్లో వణుకు మొదలైంది.



చీరాల పరిధిలో వేసిన లేఅవుట్.. ఖాళీగా ఉన్న ప్లాట్లు

ఇబ్బడి ముబ్బడిగా ఫిర్యాదులు...

జగనన్న కాలనీల లేఅవట్లకు స్థల సేకరణ, లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయింపులో జరిగిన అవకతవకలపై గత ప్రభుత్వంలోనే అధికారులకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. స్థలాల చదును పేరుతో చేసిన ఖర్చులోనూ అక్రమాలున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అధికారం అండతో వాటిని తొక్కిపెట్టి అక్రమార్కులు పబ్బం గడుపు కున్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్లలో ఇళ్ల స్థలాల కేటాయింపులో భాగంగా ప్రాథమికంగా పరిశీలన చేపట్టగా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 8,000 మంది స్థలాలు అమ్ముకోగా, దాదాపు 18,000 మంది అనర్హులకు లబ్ధి చేకూర్చినట్లు తేల్చారు. లేఅవుట్లలో దాదాపు పదివేల ప్లాట్లు ఎవరికీ కేటాయించలేదని గుర్తించారు. ఈ క్రమంలో సీసీఎల్ఏ ఆదేశాలతో తహసీల్దార్ల కనుసన్నల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు పన్నెండు వేల ఇళ్ల పట్టాలను పరిశీలించ గా 800 మందికి ఆయాచిత లబ్ధి చేకూర్చినట్లు గుర్తించారు.

466.35 ఎకరాలు.. రూ.181 కోట్లు

- పంప్‌హౌస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం
- పోలవరం - బనకచర్ల అనుసంధానంలో ముందడుగు

నకరికల్లు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పోలవరం- బనకచర్ల అనుసంధానంలో ముందడుగు పడింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పనులు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నిలిచి పోయా యి. కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పనుల్లో కదలిక వ చ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి మెగా, నవయుగ ఇంజనీరింగ్ కంపెనీలకు అప్పగించింది. తొలి దశలో కృష్ణా నది నుంచి సాగర్ కుడి కాల్వలోకి నీటిని ఎత్తి పోసే పనులు మొదలయ్యాయి. ఐదు పంపుహౌస్‌ల నిర్మాణం దిశగా చర్యలు చేపట్టారు. గోదావరి నీటిని ప్రకాశం బ్యారేజీకి తరలించిన వైకుంఠపురం వద్ద కృష్ణా నది నుంచి తోడి నకరికల్లు మండలం నరసింగపాడు వద్ద 80వ కిలోమీటరు సాగర్ కుడి కాల్వలో పోస్తారు. ఇందుకోసం ఐదు చోట్ల పంపు హౌస్‌లను నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. తొలుత పంపుహౌస్‌ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐదు పంపుహౌస్‌ల నిర్మాణానికి 466.35 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ భూసేకరణకు రూ.181 కోట్లతో ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం ఆ మోదిం చింది. దీంతో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది.

పంప్‌హౌస్‌లు ఇలా..

- మొదటిది: అమరావతి మండలం వైకుంఠపురం వద్ద
- రెండోది: లింగాపురంలో 11.5 కిలో మీటరు వద్ద
- మూడోది: క్రోసూరులో 35.25 కిలో మీటరు వద్ద
- నాల్గోది : రాజుపాలెంలో 47.25 కిలో మీటరు వద్ద
- ఐదోది: నకరికల్లు మండలం నరసింగపాడులో 65.45 కిలో మీటరు వద్ద

నకరికల్లు మండలంలో భూసేకరణ

ఈ ప్రాజెక్టు కింద నకరికల్లు మండలంలోని గుండ్ల పల్లి గ్రామంలో 78 ఎకరాల ప్రభుత్వ భూమి వినియో గించనున్నారు. నకరికల్లు పరిధిలో 283 ఎకరాలు, నరసింగపాడులో 341.91 ఎకరాలను సేకరించాల్సి ఉంది. నరసింగపాడులో పంపు హౌస్ నిర్మాణానికి జలవనరుల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రావిటీ ద్వారా కాల్వ తీసేందుకు 190 ఎకరాలను సేకరించాల్సి ఉంది. కాగా జలవనరుల శాఖ అధికారులు రెవె న్యూ అధికారులతో భూ సేకరణకు చర్చలు జరు పుతున్నారు.

ఎకరాకు రూ.50 లక్షలు కావాలి

ఎకరాకు రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని పోలవరం-బనకచర్ల అనుసంధానంలో భూములు కోల్పోతున్న నరసింగపాడు రైతులు కోరుతున్నారు. తమ భూములు సారవంతమైనవే కాకుండా తమ జీవనాధారమని రెండు పంటలు పండుతాయని ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమకు ఆమోదయోగ్యం కాదంటున్నారు.పరిహార విషయంపై రైతులు అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తున్నారు.

తెలుగు నాటకాన్ని ప్రోత్సహించండి

● రంగస్థలి వార్షికోత్సవ సభలో ఎంపీ లావు



సభలో మాట్లాడుతున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

నరసరావుపేట కల్చరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలుగు నాటకాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. శనివారం భువనచంద్ర టౌన్‌హాల్‌లో జరుగుతున్న నరసరావుపేట రంగస్థలి 45వ వార్షికోత్సవం, 24వ జాతీయ స్థాయి ఆహ్వాన తెలుగు నాటిక పోటీల రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జీవితాన్ని కళలు ప్రతిబింబిస్తాయని, సమాజంలో ఉన్న సమస్యలను ఎత్తిచూపుతూ కళలు చైతన్యాన్ని కలిగిస్తాయన్నారు. కమ్యూనిస్టులు కళల ద్వారానే సమస్యలను పాలకులకు ఎత్తి చూపేవారని గుర్తు చేశారు. ప్రభుత్వం వైపు నుంచి ఏ సహకారం కావాలన్నా, తన దృష్టికి తెస్తే తప్పకుండా సహాయ సహకారం అందిస్తానని నిర్వాహకులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాగా రంగస్థలి ప్రతిభా పురస్కారం ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు చలసాని కృష్ణ ప్రసాద్‌కు అందజేశారు. పురస్కార గ్రహీతను ఎంపీ లావు చేతుల మీదుగా సత్కరించారు. ఆత్మీయ అతిథులు ఎం.ఎ.ఎం కళాశాలల చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, సంరక్ష సొసైటీ జనరల్ సెక్రటరీ బీఆర్ సుశీల్‌కుమార్‌లను రంగస్థలి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రెండో రోజు ప్రదర్శించిన కళాంజలి, హైదరాబాద్ వారి అన్నదాత నాటిక ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. రెండో ప్రదర్శనగా వెలగలేరు థియేటర్ ఆర్ట్స్, వెలగలేరు వారి రాత నాటిక ఆలోచింపచేసింది. కపలవాయి రాజేంద్రప్రసాద్. రాకీ మీడియా అధినేత నల్లపాటి రామచంద్రప్రసాద్ పాల్గొన్నారు. రంగస్థలి మాజీ అధ్యక్షుడు కిలారు వెంకట్రావ్ అధ్యక్షత వహించగా, రంగస్థలి కార్యవర్గ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించారు.

మెప్మాలో వెలుగు చూస్తున్న అక్రమాలు

● గ్రూప్‌లుగా ఏర్పాటు చేసి అనర్హులకు పెద్దఎత్తున రుణాలు

బాపట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బాపట్ల పట్టణంలోని మెప్మా విభాగంలో బినామీల అక్రమాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ లబ్ధిదారులను గ్రూప్‌లుగా ఏర్పాటు చేసి బ్యాంక్ రుణాలు ఇప్పించి గృహాలు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. దీంతో అర్హులతోపాటు అనర్హులను కలిపి గ్రూప్‌లుగా ఏర్పాటు చేసి పెద్దఎత్తున రుణాలు ఇప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2022 - 2023 సంవత్సరంలో సుమారు 62 స్వయం సహాయక సంఘాలు నూతనంగా ప్రారంభించారు. వీరికి సుమారు రూ.5 కోట్ల రుణాలుగా ఇచ్చారు. వీరిలో ఎక్కువ మంది బినామీలుగా ఉన్నట్లు సమాచారం. కొంతమంది 5 నుంచి 6 గ్రూప్‌లలో ఉన్నట్లు తెలిసింది. తీసుకున్న రుణం సకాలంలో చెల్లిస్తూ వస్తే ఏ ఇబ్బంది ఉండేది కాదు. బ్యాంక్ రుణాలు మాఫీ చేస్తారనే ఆలోచనతో పెద్దఎత్తున రుణాలు తీసుకొని తిరిగి చెల్లించకుండా ఉండిపోయారు. తీరా బ్యాంక్‌లకు డబ్బులు చెల్లించకపోవటంతో లాయర్ నోటీసులను పంపించారు. వీటిని మెప్మా సీఎంఎం ద్వారా గ్రూప్‌ల వారికి అందజేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కమిషనర్ జి.రఘునాథరెడ్డి సీఎంఎం ఎన్.సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. తాజాగా జ్యోతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలుగా ఉన్న ఎస్.మేరీప్రసన్న కుమారికి అప్పట్లో బ్యాంక్ రుణం రూ. 30 వేలు మంజూరు చేశారు.మంజూరు చేసిన రుణంలో కేవలం రూ. 10 వేలు మాత్రమే ఆర్‌పి రజియా తనకు ఇచ్చిందనీ, తిరిగి మొత్తం బ్యాంక్‌కు చెల్లించినట్లు ఆమె తెలియజేసింది. ప్రస్తుతం బ్యాంక్ లావాదేవీలు చూస్తే తాను ఇంకా లక్షా 90 వేలు రూపాయిలు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. దీంతో లబోదిబోమంటూ ఆ యువతి మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డికి ఫిర్యాదు చేసింది. కమిషనర్ దీనిపై విచారించాలని మెప్మా సీఎంఎం ఎన్.సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. విచారించిన సీఎంఎం సదరు గ్రూపునకు ఇంకా రూ. 19 లక్షలు బకాయి ఉన్నట్లు తేల్చారు. దివ్యాంగురాలైన మేరీప్రసన్నకుమారి తనకు న్యాయం చేయాలని శనివారం మెప్మా కార్యాలయంలో బోరున విలపించింది. ఈ విషయమై సీఎంఎంను వివరణ కోరగా ఇలాంటి అక్రమాలు అనేకం జరిగినట్లు తెలిసిందనీ, వీటన్నిటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని చెప్పారు.

కమిటీ సభ్యులను మార్చాలి

పెదకాకాని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కొద్ది రోజులుగా లా విభాగంలో జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు శుక్రవారం అధికారులు నియమించిన కమిటీలో మార్పు చేయాలని దళిత విద్యార్థి సంఘం నాయకులు శనివారం రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంను కలిసి వినతిపత్రం అందజేశారు. లా విభాగంలో పనిచేస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ ఎల్. జయశ్రీని తక్షణమే విధుల నుంచి తొలగించాలని పేర్కొన్నారు. కమిటీలో సభ్యులుగా ఉన్న రంగయ్యను కూడా మార్చాలని, ఎటువంటి సంబంధం లేని డీన్ సుధాకర్‌ను కూడా మార్చివేయాలని కోరారు. కమిటీలో తప్పనిసరిగా షెడ్యూల్ కులాలకు చెందిన ప్రొఫెసర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్డీఎస్ఎఫ్, డీఎస్ఏ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా..

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ పీపీఎస్ పాల్ కుమార్ నియమితులయ్యారు. శనివారం ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు నియామక ఉత్తర్వులను పాల్ కుమార్‌కు అందజేశారు. పాల్ కుమార్ ప్రస్తుతం వ్యాయామ విద్య డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నా భర్త ఆచూకీ తెలియజేయండి

● పల్నాడు జిల్లా ఎస్పీని ఆశ్రయించిన భార్య



ఎస్పీ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతున్న మాధవి

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీ నారాయణపురం ఎస్‌బీఐలో గతంలో గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తున్న తన భర్త చేపూరి పూర్ణచంద్రరరావు గత కొద్ది రోజుల నుంచి కన్పించటం లేదని, ఆయన ఆచూకీ తెలియ జేయాలని పూర్ణచంద్రరరావు భార్య మాధవి, ఆమె బంధువులు శనివారం ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాధవి మాట్లాడుతూ.. 'గతంలో దాచేపల్లి పీఎస్‌లో, ప్రస్తుతం గురజాల డీఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు వద్ద పూర్ణచంద్రరరావు రూ.3 లక్షలు అప్పు తీసుకున్నాడు. వడ్డీ రూపంలో రూ.లక్ష చెల్లించాడు. మిగిలిన డబ్బులు చెల్లించకపోవతో డబ్బులు చెల్లించాలని హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు పూర్ణచంద్రరావుపై ఒత్తిడి తెచ్చాడు. అనంతరం జనవరి 25న పూర్ణచంద్రరరావును, తన మామను దాచేపల్లి పోలీసుస్టేషన్‌లో ఉంచి ఇబ్బంది పెట్టారని మాధవి తెలిపింది. అనంతరమే పూర్ణచంద్రరావు, తన మామ ఇద్దరూ కనపడకుండా పోయారని, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావే వారిని తీసుకు వెళ్లుంటాడాడని ఆరోపించింది. ఈ విషయంపై వెంటనే విచారణ చేపట్టాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

మృతుల కుటుంబాలకు నష్టపరిహారం విడుదల

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు గురై ఉమ్మడి గుంటూరు జిల్లాలో చనిపోయిన నలుగురు వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసింది. ఫిరంగిపురం మండలం సిరింగిపాలెంకు చెందిన పెరికల జ్యోతి, మంగళగిరి మండలంలోని ఆత్మకూరుకు చెందిన రావూరి రాణి, అమరావతి మండలంలోని ధరణికోటకు చెందిన బలుసుపాటి వినయ్, దాచేపల్లి మండలంలోని తంగెడకు చెందిన దారం మణికంఠ పిడుగుపాటుతో చనిపోయారు. వీరి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాని శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

మహాశివరాత్రికి 163 ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26న మహాశివరాత్రి పురస్కరించుకొని ఆర్టీసీ 163 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుంది. ఈ నెల 25న సాయంత్రం నుంచే ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తెస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి ఎమ్ రవికాంత్ తెలిపారు. మహాశివరాత్రికి శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఎటువంటి సమస్యల్లేకుండా ఆర్టీసీ పరంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విభజిత జిల్లాలోని గుంటూరు-1, 2 డిపోలతో పాటు మంగళగిరి, తెనాలి, పొన్నూరు డిపోల నుంచి మొత్తం 163 సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గుంటూరు నుంచి కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లే భక్తుల కోసం గుంటూరు-1, 2 డిపోలతోపాటు మిగతా మూడు డిపోల నుంచి నరసరావుపేట వరకు 88 బస్సులను ఆపరేట్ చేయనున్నారు. ప్రతి పది నిమిషాలకో బస్సు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక శ్రీశైలం, అమరావతి, క్వారీ, గోవాడ వంటి మిగతా శైవక్షేత్రాల కోసం అదనంగా 75 బస్సులను సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైతే అదనపు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని డీపీటీవో పేర్కొన్నారు.

వృద్ధురాలి హత్యకేసులో ఇద్దరు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ మధుపవన్

పెదనందిపాడు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పెదనందిపాడుకు చెందిన వృద్ధురాలిపై అత్యాచార, హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రేకులు షెడ్డులో నివాసం ఉంటున్న యార్ల రమణమ్మ(64)పై ఈ నెల 2వ తేదీ వేకువజామున అదే ప్రాంతానికి చెందిన పాత నేరస్తులు పాలపర్తి మంజు, పాలపర్తి సాంబ సోదరులు అత్యాచారం చేసి హతమార్చారు. అదే రోజు రమణమ్మ కూతురు వీరమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు చేశారు. సంఘటనా స్థలంలో క్లూస్ టీం వేలిముద్రలు నేరస్తుల వేలిముద్రలు సరిపోవడంతో వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి పెదనందిపాడులో సంచరిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితులు గతంలో ఒక అత్యాచార కేసులో జైలుకు వెళ్లి వచ్చారనీ, సాంబ చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. రమణమ్మ హత్య కూడా తామే చేసినట్లు విచారణలో అంగీకరించడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరిచారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ మధుపవన్, సిబ్బందిని ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుదాఘాతానికి రైతు మృతి

కొల్లూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి ఓ రైతు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చినపులివర్రు గ్రామానికి చెందిన మాతంగి వరరాజబాబు (59) మొక్కజొన్న పంటకు నీరు అందిస్తున్నాడు. ఉదయం నుంచి పొలం పనుల్లో నిమగ్నమైన రైతు దాహం వేయడంతో మోటారు వద్దకు వెళ్లి నీరు తాగే క్రమంలో పైపునకు విద్యుత్ ప్రసరించడంతో షాక్‌కు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాపాడేందుకు వాహనంలో వైద్యశాలకు తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి సమాచారాన్ని విద్యుత్ శాఖ ఏఈ సుధాకరబాబు, ఎస్ఐ ఏడుకొండలుకు తెలియజేశారు. కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపుతామని ఎస్ఐ తెలిపారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

దుగ్గిరాల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపాలెం గ్రామంలో 1100 గ్రాముల గంజాయిని దుగ్గిరాల పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల గంజాయి వ్యసనం బారిన పడిన యువకులు కొందరు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారంతో ఎస్సై ఎస్. వెంకటరవి నిఘా వేసి పట్టుకున్నారు. నలుగురు విక్రేతలతో పాటు ఇద్దరు వినియోగదారులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా గంజాయి విక్రేతల్లో ఒకరు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. చిలువూరు, రేవేంద్రపాడు పరిసరాలు గంజాయికి అడ్డాగా మారిన విషయం విదితమే.

వేటపాలెం ఎడ్లకు ప్రథమ స్థానం



పోటీల్లో వేటపాలెం ఎడ్లు

మాచవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఎడ్ల పోటీల ప్రదర్శనలు ఆదివారంతో ముగిశాయి. సేద్యం విభాగంలో బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివ కృష్ణ చౌదరి ఎడ్లు 3770.9 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా సంతమాగులూరు గ్రామానికి చెందిన వజ్రాల తేజశ్వనీరెడ్డి ఎడ్లు 3250 అడుగుల దూరాన్ని లాగి రెండో స్థానంలో, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామానికి చెందిన సంపటం వీరబ్రహ్మనాయుడు ఎడ్లు 3149.7 అడుగుల దూరాన్ని లాగి మూడో స్థానంలో, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప మాగులూరు గ్రామానికి చెందిన కనుబుద్ది రవి శంకర్‌రెడ్డి ఎడ్లు 2798.6 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానంలో, పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన ముక్కపాటి హనుమంతరావు చౌదరి ఎడ్లు 2792 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానంలో, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామానికి చెందిన సిద్ధి మల్లేశ్వరి ఎడ్లు 2567.3 అడుగుల దూరాన్ని ఆరో స్థానంలో, పల్నాడు జిల్లా గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన రాయంకుల రామారావు చౌదరి ఎడ్లు 1505 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానంలో నిలిచాయి. వీరికి నగదు బహుమతులతో పాటు షీల్డ్ బహూకరించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గూడా శ్రీనివాసరావు, తంగెడ హసన్‌లు వ్యవహరించారు.

జీవితంలో కృత్రిమ మేధస్సు అంతర్భాగమే



అధ్యాపకులను సత్కరిస్తున్న వర్సిటీ తాత్కాలిక ఉపకులపతి కంచర్ల గంగాధరరావు

పెదకాకాని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సమకాలీన సమాజంలో కీలకమైన భాగంగా కృత్రిమ మేధస్సు ఉద్భవించిందనీ, విభిన్న కోణాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. కృత్రిమ మేధపై గత రెండు రోజులుగా వర్సిటీలో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ విస్తృత ప్రభావం, ఆరోగ్య సంరక్షణ, విద్య, వినోదంపై విస్తరించి ఉందన్నారు. హైదరాబాదులోని వర్ధన్ డేటా సైన్స్ అధ్యక్షుడు ఎస్.వి. రమణమూర్తి మాట్లాడుతూ రాబోయే రోజులలో మనిషి జీవన విధానాన్ని సులభతరం చేయబోతుందనీ, అనేక రంగాలలో సమర్థతను పెంచుతుందని తెలిపారు. సదస్సులో కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ కె.లావణ్య, డాక్టర్ జి.నీలిమ, డాక్టర్ యూ. సూర్య కామేశ్వరి, డాక్టర్ ఆర్ వసంత, పుష్పలత, డాక్టర్ బసవేశ్వరరావు పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వస్తువు నాణ్యతతో నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

పెదకాకాని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ వాణిజ్య విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న వ్యాపార విశ్లేషణ- మేధస్సు పురోగతి అనే రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి మాట్లాడుతూ వస్తు ఉత్పత్తిపై అవగాహన ఉండాలని, వస్తువు నాణ్యత పాటించినట్లయితే వినియోగదారుడు దానిపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని పేర్కొన్నారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, విభాగాధిపతి, జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజేష్ విశ్వనాథన్, అధ్యాపకులు వై.శ్రీనివాసులు, సంయుక్త ఇన్ఫో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బుచ్చిబాబు, తదితరులు వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎస్.రత్న కిషోర్, డాక్టర్ ఎ.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111.119.130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల కాపీ చూపుతున్న కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

రేపటి నుంచి ఆర్వీఆర్ జేసీలో ఇన్నోవేషన్ డిజైన్ క్యాంపు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 17 నుంచి 21వ తేదీ వరకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి, మినిస్ట్రి ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో అంకుర పరిశ్రమల (స్టార్టప్) సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ బ్యూట్ క్యాంపు పేరుతో నిర్వహించే కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 73 జట్లు పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమం ప్రారంభం కోసం ఉన్నత విద్యామండలి చైర్మన్ కే మధుమూర్తి, ఏఎన్‌యూ వీసీ గంగాధర్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. యువతీ, యువకులు తమ అంకుర పరిశ్రమల్ని ఇక్కడ ప్రదర్శిస్తారని ప్రిన్సిపాల్ కొల్లా శ్రీనివాస్ వెల్లడించారు. దీనికోసం ప్రభుత్వం రూ.13 లక్షల నిధులు అందించినట్లు ఉత్తర్వులు వచ్చినట్లు వివరించారు.

శ్రేష్ఠ హాస్పిటల్స్‌లో.. ఫెరిఫెరల్ బెలూన్ యాంజియోప్లాస్టీ!

● రక్తనాళాల సమస్యలకు సమర్థవంతమైన చికిత్స

గుంటూరు మెడికల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ స్థాయి కార్పొరేట్ వైద్యం అందించేందుకు శ్రేష్ఠ హాస్పిటల్స్ కృషి చేస్తున్నట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి, డాక్టర్ హేమచందర్ కొర్రపాటి తెలిపారు. శని వారం గుజ్జనగుండ్ల సెంటర్లోని శ్రేష్ఠ హాస్పిటల్స్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్ నాగార్జున గొట్టిపాటి మాట్లాడుతూ ఇటీవల 55 ఏళ్ల గల రోగి కాళ్లల్లో రక్తప్రసరణ తగ్గిపోయి తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న రోగికి శ్రేష్ఠ హాస్పిటల్స్‌లో అరు దైన, క్లిష్టమైన ఫెరిఫెరల్ బెలూన్ యాంజియోప్లాస్టీ చికిత్స చేసి ఉపశమనం కలిగించి నట్లు తెలిపారు. ఈ ఆధునిక చికిత్సతో కాళ్లల్లో రక్తప్రసరణను సాధారణ స్థాయికి తెచ్చినట్లు వివరించారు. బాధితుడికి కాళ్లనొప్పి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఈ చికిత్సలో సమస్య ఉన్న భాగంపై బెలూన్‌తో కూడిన సన్నని కెథడర్‌ను ధమనిలోకి చొప్పించి, మూసుకపోయిన భాగాలను తెరుస్తారన్నారు. తద్వారా రక్తప్రవాహాన్ని మెరుగుపడుతుందని తెలిపారు. శ్రేష్ఠ హాస్పిటల్స్‌లో బైపాస్ సర్జరీలు, కార్డియాక్ స్టెంట్‌లు, పేస్ మేకర్స్, ఫెరిఫెరల్ యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందిస్తున్నట్లు డాక్టర్ నాగార్జున తెలిపారు.



చికిత్స చేస్తున్న కార్డియాలజిస్ట్ నాగార్జున గొట్టిపాటి

బాలకార్మికుల కోసం సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేశాం

● డీఈవో సీవీ రేణుక

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): బాలకార్మికుల కోసం సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేశామని, బడి బయట ఉన్న విద్యార్థుల్ని గుర్తిస్తామని డీఈవో సీవీ రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'బాల్యం వ్యర్థం' అనే కథనంపై ఆమె స్పందించారు. మిర్చియార్డులో పనుల కోసం బిహారు, ఒడిసా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ నుంచి కూలి పనుల కోసం వచ్చిన కుటుంబాలు మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఇటువంటి పిల్లల కోసం నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఇప్పటికే మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో హాస్టల్స్ ప్రారంభమయ్యాయని డీఈవో వివరించారు. వారికి అక్కడ విద్య అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. గుంటూరు, రూరల్ మండల పరిధి లో మొత్తం 27 సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేశామని డీఈవో వివరించారు.

సీఎంఏ ర్యాంకర్‌ను అభినందించిన ఎమ్మెల్యే నసీర్



సీఎంఏ ర్యాంకర్ మహమ్మద్ ఆలీని అభినందిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన సీఎంకే ఫలితాల్లో జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు సాధించిన శ్రీమేధ విద్యార్థి షేక్ మొహమ్మద్ ఆలీని తూర్పు ఎమ్మెల్యే నసీర్ శనివారం తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో శ్రీమేధ చైర్మన్ అన్నా నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



కూచిపూడిని ప్రదర్శిస్తున్న కళాకారులు

గుంటూరు (తూర్పు) ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సంస్కృతి సంఘం, శ్రీత్యాగరాజ కళావేదికపై విశ్వనాధ సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో రిందా శరణ్య కూచిపూడి డాన్స్ అకాడమీ, గురు యశోద ఠాకూర్ శిష్యులు, హైదరాబాద్ విద్యార్థులతో శనివారం కూచిపూడి నృత్యం కనుల పండువగా జరిగింది. నర్తకీమణులు బొల్లా సిరిచందన, కే శ్రీనిధి, సంయుక్తాభరత్ చక్కటి హావభావాలతో నృత్య ప్రదర్శన చేసి ఆహూతులను అలరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవస్థాపకులు శ్రీ సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గురు డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, చైర్మన్ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, కన్వీనర్ సైట్లం చంద్రమోహన్, భూసురపల్లి వెంక టేశ్వర్లు పాల్గొన్నారు. నృత్యప్రదర్శన అనంతరం కళాకారులను కాజా సుబ్రహ్మణ్యం తదితరులు సత్కరించారు.

అసంపూర్తిగా సీసీ రోడ్డు నిర్మాణం

● నెలల తరబడి పట్టించుకోని కాంట్రాక్టర్
● అవస్థలు పడుతున్న సదాశివనగర్ ప్రజలు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): నగరంలోని వికాస్ నగర్ ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న సదాశివనగర్ మూడో లైన్‌లో సిమెంట్ రోడ్డు అధ్వానంగా నిర్మించారు. మూడు నెలలుగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతూనే ఉన్నాయి. ఆ రోడ్డు బారుకి వేశారు కానీ చివర ఉన్న 20 మీటర్ల రోడ్డును వదిలేశారు. అంతేగాక రోడ్డు ఏర్పాటు చేశారు కానీ సైడ్ గుంతల్లో మట్టినింపలేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయో అనే భయాందోళనలో ఉన్నారు. అసంపూర్తిగా రోడ్డు వదిలేయడం వల్ల, మట్టి నింపకపోవడం వల్ల వాహనాలతో రావడానికి స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు స్పందించి, సీసీ రోడ్డుకి ఇరువైపులా మట్టిని నింపాలని, మిగిలిన 20 మీటర్ల పూర్తి చేయాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.




సదాశివనగర్‌లో అసంపూర్తిగా వదిలేసిన సీసీ రోడ్డు, మార్జిన్లు మట్టితో నింపని చిత్రం

పారిశుధ్యంలో విప్లవాత్మకమైన మార్పులు

● సచివాలయాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం
● కమిషనర్ పులి శ్రీనివాసులు



తాలూకా ప్రాంతంలో చెత్త తొలగిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ ద్వారా గుంటూరు నగరంలో పారిశుధ్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురానున్నామని, అందులో భాగంగా వార్డు సచివాలయాల వారీగా సూక్ష్మప్రణాళిక సిద్ధం చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రాడీపేట 5వ లైన్ నుంచి సీనియర్ సిటిజెన్స్, జిల్లా జైలు అధికారులు, ట్రెజరీ అధికారులతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ, తాలూకా పరిసరాల్లో మాస్ క్లీనింగ్, మొక్కలు నాటి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం ఒక థీమ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. శనివారం గుంటూరు నగర పాలక సంస్థ 206 వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు, మాస్ క్లీనింగ్ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అద నపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సీఎంవోహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్‌వో డాక్టర్ రవిబాబు, జిల్లా జైలు అధికారులు వీరేంద్రప్రసాద్, కిరణ్‌కుమార్, తేజస్, ప్రేమ్‌సాగర్, పెన్షనర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, ప్రభుదాస్, నోడల్ ఆఫీసర్ రాంబా బు, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో జీఎంసీ బోర్డులు ఏర్పాటు చేయాలి : కమిషనర్

గుంటూరు నగరంలో ఖాళీ స్థలాలను యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని, లేకు టే సదరు స్థలాల్లో గుంటూరు నగర పాలక సంస్థ బోర్డులు ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా ఐపీడీ కాలనీ, ఎల్ఆర్ కాలనీ, సంగడిగుంట, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. నివాస ప్రాంతాల్లో పందుల పెంపకం నిషేధమని, ప్రజారోగ్య దృష్ట్యా పందుల యజమానులకు నివాసాల మధ్యలో పెంపకం చేయకూడదని నోటీసులు ఇవ్వాలన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్దే వ్యర్థాలను తడిపొడి చెత్తలు విభజించి పారిశుధ్య కార్మికులకు ఇచ్చేలా సచివాలయ కార్యదర్శులు వారికి అవగాహన కలిగించాలన్నారు. వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమినిటి కార్యదర్శులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచి వాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ గుంటూరు-1 డిపోలో పరిసరాల శుభ్రత

గుంటూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు-1 డిపో మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పరిసరాల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిపో పరిధిలోని సిబ్బంది, అధికారులు డిపో ఆవరణతో పాటు గ్యారేజ్‌లో వ్యర్థాలను తొలగించారు.



డిపో కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఉద్యోగులు

● ఏపీసీపీడీసీఎల్ గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులు, అధికారులంతా కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఎక్కడి కక్కడ వ్యర్థాలను తొలగించారు. అనంతరం ఈఈ శ్రీనివాసబాబు మాట్లాడుతూ స్వచ్ఛ కార్యాలయంగా మార్చేందుకు ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు విద్యుత్ అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల కట్టడికి కృషి చేయాలి

● ఎస్పీ సతీష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్, చిత్రంలో అదనపు ఎస్పీ సుప్రజ

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఉపయోగించి నేరాల కట్టడికి కృషి చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వేలి ముద్రలు, అరచేతి ముద్రలు, ఫొటోలు ద్వారా నేరస్థులను కనిపెట్టడానికి ఉపయోగించే సాంకేతిక పరికరాల గురించి శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ఉపయోగించి నేరస్తుల గుర్తింపు, నేరాల కట్టడి అనేది సులభతరం అవుతుందన్నారు. సాంకేతిక పరికరాలకు సంబంధించి ప్రస్తుతం జిల్లాలో 11 అరచేతి ముద్రల ప్రత్యక్ష స్కానింగ్ పరికరాలు ఉన్నాయని, వీటి సహాయంతో పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన ముద్దాయిల (ప్రతి ఒకరి) వేలి ముద్రలు, అరచేతి ముద్రలు, ఫొటోలు తీసుకొని, వాటిని ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంలో నమోదు చేయడం వల్ల నేరస్తుల పూర్తి వివరాలు పోలీసు వారి వద్ద ఉంటుందన్నారు. అదే విధంగా 54 మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైసెస్ ఉన్నాయని వీటి ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించి, పరిశీలిస్తే పాత నేరస్తులు ఎవరైనా ఉంటే వెంటనే పసిగట్టవచ్చని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్స్) సుప్రజ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడే నేరాల దర్యాప్తులో, నేరస్తుల కదలికలను పసిగట్టడంలో పురోగతి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫింగర్ ప్రింట్ విభాగం ఎస్ఐ శ్రీనివాసరావు, పలు పోలీస్‌స్టేషన్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి వితరణ

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : హోంగార్డు మాలకొండయ్య డీజీపీ కార్యాలయంలోని సాంకేతిక విభాగంలో విధులు నిర్వహిస్తూ గత ఏడాది నవంబరు 20న గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తోటి హోంగార్డులు అండగా నిలిచారు. ఈ మేరకు శనివారం హోంగార్డులు ఒక రోజు వేతనం రెండు లక్షల 27 వేల 910 రూపాయల చెక్కును జిల్లా పోలీస్ కార్యాలయంలో మాలకొండయ్య కుటుంబ సభ్యులకు ఎస్పీ సతీష్ కుమార్ అందించారు. జిల్లాలోని హోంగార్డులు అందరూ తమ ఒకరోజు జీతాన్ని ఎస్పీ చేతుల మీదుగా మరణించిన హోంగార్డు సతీమణి ఆదిలక్ష్మికి అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు, ఆర్ఐ రాజారత్నం, జిల్లా హోంగార్డు ఎన్‌సివో హెచ్‌సీ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

నేడు వృద్ధులకు పెన్షన్ పంపిణీ

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ అగ్రహారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ఆదివారం 108 మంది వృద్ధులకు పెన్షన్, ఉచిత బియ్యం పంపిణీ నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు రాయవరపు అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేగాక ఏషియన్ వాస్కులర్ ఆస్పత్రి, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థినులపై ల్యాబ్ టెక్నీషియన్ లైంగిక వేధింపులు

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జీజీహెచ్‌లో ల్యాబ్ టెక్నీషియన్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. శిక్షణ విద్యార్థులను బ్లడ్ బ్యాంక్ ఉద్యోగి ఒకరు లైంగికంగా వేధించినట్లు తెలిసింది. దీంతో బాధిత విద్యార్థినులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ముగ్గురు అధికారులతో విచారణ కమిటీ నియమించారు. అయితే ఈ ఘటనపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు రాలేదు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో మోసం

భారత్ పేట 8వ లైన్‌కు చెందిన గోపిశెట్టి సాయిపవన్ అనే యువకుడి వద్ద ఉద్యోగం పేరుతో డబ్బు తీసుకుని మోసం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోపిసాయి బీటెక్ వరకు చదువుకొని ఖాళీగా ఉంటున్నాడు. హిమబిందు అనే ఆమె విక్టోరియా జాబ్ సర్వీస్ పేరుతో గోపిసాయిని ఫోన్లో సంప్రదించి సాఫ్ట్‌వేర్ జాబ్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి అతడి నుంచి, అతని స్నేహితులు, బంధువుల నుంచి రూ.ఆరు లక్షల 80 వేలు వసూలు చేసి హైదరాబాదులోని ఒక కంపెనీలో రెండు నెలలు పని చేయించుకుని జీతం ఇవ్వకుండా కంపెనీ మూసేసినట్లుగా చెప్పి మోసం చేసింది. దీనిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలు నమ్మొద్దు

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్



కత్తెర సురేష్‌కుమార్

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. కూటమి ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు దశలవారీగా అమల వుతాయని స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మహిళలకు ఏడాది కి మూడు సిలిండర్లు పథకం అమలు జరుగుతుందని, మే, జూన్ నాటికల్లా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.20 వేలు అందించే పథకం అమలవుతాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు మాత్రమే అవుతుందని అన్ని సర్దుబాటు చేసుకుని దశలవారీగా అన్ని పథకాలు ప్రజలకు అందిస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్‌లో ఏ ఒక్క పథకాన్ని కూడా ఆపదని హామీ ఇచ్చారు. అన్న క్యాంటీన్లు ఇప్ప టికే విజయవంతంగా నడుస్తూ పేదల ఆకలి తీరుస్తున్నాయని చెప్పారు. ఇటువంటి మంచి పథకాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్య ప్రచారాలు చేస్తూ విమర్శలు చేయటం వైసీపీకి తగదని ఆయన హితవు పలికారు.

విద్యార్థినులు తల్లిదండ్రుల ఆశయాల్ని నెరవేర్చాలి

● మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నేటి తరం విద్యార్థినులు తల్లిదండ్రుల ఆశయాల్ని నెరవేర్చేలా వ్యవహరించాలని మాజీమంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ విజ్ఞ ప్తి చేశారు. శనివారం సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన 83వ వార్షికోత్సవంలో ఆమె మాట్లాడారు. లక్ష్యసాధన కోసం విద్యార్థినులు కృషి చేయాలని, చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మరో అతిథి డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ సమాజంపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి, విద్యార్థి విభాగం కన్వీనర్ సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శక్కాయల అరుణను సత్కరిస్తున్న డాక్టర్ ఉమాశంకర్, ప్రిన్సిపాల్ జ్యోత్స్నకుమారి తదితరులు

మండలిలో ఆలపాటి సేవలు అవసరం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): శాసనమండలిలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలు అవసరమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మేడిద బాబూరావు పేర్కొన్నారు. అంబేద్కర్ భవన్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతు తెలుపుతుందని అన్నారు. నిరుద్యోగ అభ్యర్థులకు ఉన్నత స్థాయిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాజేంద్రప్రసాద్ ముందుకు వచ్చారని అన్నారు. రానున్న రోజుల్లో అంబేద్కర్ భవన్‌లో ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగ, పింఛన్‌దారులకు హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు యోహాన్, గాబ్రియేలు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేడిద బాబురావు, పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు

నూతన డీవైఈవోను సత్కరించిన ఎస్టీయూ నాయకులు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నూతన డిప్యూటీలో డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఏసురత్నంను ఎస్టీయూ నాయకులు శనివారం సత్కరించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డీ పెదబాబు, డీకే సుబ్బారెడ్డి, పూర్వనాయకులు సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు తదితరులు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేశారు. ఇదిలా ఉంటే శనివారం జరిగిన క్లస్టర్ సమావేశం సందర్భంగా హాజరును సాయంత్రం 5.30కి లాక్ చేయడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయబాబు, వై శ్యాంబాబు, జోజప్ప, జేవీఎస్ ప్రసాద్, షేక్ బాజీ, దిబ్బయ్య, మహంకాళీ, ఎంపీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై నిర్వహించిన ర్యాలీలో స్టెప్ సీఈవో చంద్రముని, మేనేజర్ రాధిక, హిందూ కళాశాల, ప్రభుత్వ వృత్తివిద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, చెత్తనుంచి సంపద సృష్టించే విషయాలపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

17న సాయినాధుని దేవాలయ వార్షికోత్సవం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేట షిరిడీ సాయిబాబా ధ్యానమందిర 12వ వార్షికోత్సవం ఈనెల 17వ తేదీ సోమవారం ఘనంగా జరుపుతున్నట్లు నిర్వాహకులు వేమూరి లక్ష్మీనరసింహారావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఐదు గంటల 40 నిమిషాలకు కాకడ హారతి అనంతరం భక్తులందరితో పంచా మృతాభిషేకాలు జరుగుతాయన్నారు. 9 గంటలకు సాయిసత్య వ్రతాలు ముందుగా నమోదు చేసుకున్న దంపతులతో నిర్వహిస్తారని చెప్పారు. భక్తులు విశేషంగా పాల్గొనాలని కోరారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడుస్టేషన్ పరిధిలోని పెదపలకలూరు రోడ్డులోగల గోల్డెన్ బార్ వద్ద మద్యం విక్రయిస్తున్న షేక్ సుభానిని పోలీసులు అరెస్టు చేశారు. మేడికొండూరుకు చెందిన సుభాని గోల్డెన్ బార్ వద్ద వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో అతడి నుంచి 33 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

మురుగునీరు పారేదెట్లా!

నల్లపాడు రోడ్డులో, పీకల వాగులోని ప్రధాన కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు కదలటం లేదు. దీంతో అక్కడ వెదజల్లే దుర్వాసనలు భరించలేక చుట్టుపక్కల వారు గగ్గోలు పెడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది కొన్ని ప్రాంతాలను విస్మరించటంతో మురుగు నిలిచి దోమలకు ఆవాసంగా తయారైంది. - గుంటూరు (ఆంధ్రజ్యోతి).



నల్లపాడు రోడ్డులో మిర్చి యార్డు వద్ద..



శ్రీరామ్ నగర్ వద్ద



కంకరగుంట గేటు వద్ద పీకల వాగులో..

- మిర్చియార్డులో ఎవరి వాదన వారిది
- మిర్చి ధర పెంచడం లేదని రైతుల ఆరోపణ
- మిర్చి నాణ్యత బాగోకపోవడం వలనేనంటున్న వ్యాపారులు
- నిస్సహాయ స్థితిలో గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ

ధరపై.. దిగాలు





రైతులు తీసుకొచ్చిన మిర్చిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో యార్డులోనే ఎండబెడుతున్న వ్యాపారులు

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో 30 శాతం కూడా వ్యాపారం జరగని తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో మిర్చి ధర రోజు రోజుకూ పెరుగుతున్నది. మరోవైపు పేరుకు ఆసియా ఖండంలోనే అతి పెద్ద మిర్చియార్డుగా పేరుగాంచిన గుంటూరు ఏఎంసీలో మాత్రం ధర పెరగడం లేదు. కొనుగోళ్లు జరుగుతున్నా రైతులు ఆశించిన ధర రాకపోతుండటంతో దిగాలు చెందుతున్నారు. ఇందుకు ఇటు రైతులు, అటు వ్యాపారులు భిన్నమైన వాదనలు వినిపిస్తున్నారు. తాము తీసుకొచ్చిన మిర్చికి నాణ్యత లేదని, కాయ సైజు తక్కువగా ఉందని, తేమ శాతం అధికంగా ఉందని చెప్పి వ్యాపారులు రేటు తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా రైతులు తీసుకొస్తున్న మిర్చి రంగు బాగుండాలని కొంతమంది నీళ్ల స్ప్రే చేయడం, బాగా ఎండకుండానే మెతకగా ఉన్న తరుణంలోనే తీసుకొస్తుండటం వలన ఎక్స్‌పోర్టర్లు ధర పెంచడానికి ఆసక్తి చూపడం లేదని కమీషన్ వ్యాపారులు చెబుతున్నారు. ఖమ్మం మార్కెట్‌లోకి వస్తున్న మిర్చి క్వాలిటీగా ఉంటుండటంతో అక్కడ క్వింటాల్‌కు రూ. 500 నుంచి రూ. 1000 వరకు అధిక ధర పెట్టి కొనుగోలు చేస్తున్నారని పేర్కొంటున్నారు.

గుంటూరు మిర్చియార్డులో సీజన్ మొదలై ఇప్పటికే నెలన్నర దాటిపోయింది. అయినప్పటికీ క్వింటాల్ మిర్చి రూ. 13 వేల నుంచి రూ. 13,500 వద్దనే కొనసాగుతున్నది. మరోవైపు ఖమ్మం మార్కెట్ యార్డులో గత వారం తేజ క్వాలిటీ మిర్చి క్వింటాల్ రూ. 14,500కు చేరింది. అక్కడ ఇంకా ధర పెరిగేందుకు ఆస్కారం ఉందని ఇక్కడి ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అక్కడికి వస్తున్న మిర్చి క్వాలిటీతో పాటు హమాలీ, లారీ కిరాయి చార్జీలు తక్కువగా ఉండటం కూడా వ్యాపారస్తులు ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయడానికి ఒక కారణంగా ఉన్నది. మరోవైపు గుంటూరు మిర్చియార్డులో సిండికేట్లదే రాజ్యం. యార్డులో రైతు అడుగు పెట్టినప్పటి నుంచి పీక్కు తినేందుకు ప్రయత్నిస్తుంటారు. ఎన్ని ఆదేశాలు ఇస్తున్నా లాట్ల నుంచి మచ్చుకాయలు తీయడం ఆపడం లేదు. కమీషన్ వ్యాపారుల దుకాణాల వద్దనే ఈ తతంగం జరుగుతున్నది. ముఠావర్కర్లు ఒకపక్క హమాలీ చార్జీలు తీసుకొంటూనే మరోవైపు కేజీలకు కేజీల మిరపకాయలను తీసుకొంటుండటం వలన రైతుకు ప్రత్యక్షంగానే నష్టం జరుగుతున్నది.

రైతులు... ఇలా చేయండి

మిర్చియార్డుకు రైతులు తమ మిరపకాయలను తీసుకొచ్చేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. సైజుల వారీగా ముందుగానే గ్రేడింగ్ చేసుకొంటే మంచిది. కాయ మెతకగా ఉన్నప్పుడు తీసుకురావొద్దు. కల్లాల్లో బాగా ఎండబెట్టి తీసుకురావాలి. ఎట్టిపరిస్థితుల్లో తూకం పెరగాలని మిర్చి టిక్కీలకు నీళ్లు వెదజల్లొద్దు. రంగు, సైజు, బాగా ఎండి ఉంటే కచ్చితంగా వ్యాపారుల నుంచి పోటీ ఉంటుంది. అప్పుడు రైతు తనకు ఇష్టమైన ధరకు అమ్ముకోవచ్చు. ప్రస్తుతం కొనుగోళ్లు బాగా జరుగుతున్నందున కొంచెం క్వాలిటీ మిరపకాయలు తీసుకొస్తే ధర క్వింటాల్ రూ. 15 వేలు దాటడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. క్వాలిటీ తీసుకొచ్చినా ధర పెంచకపోతే అప్పుడు వ్యాపారులను నిలదీయొచ్చు. మార్కెట్ కమిటీకి కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది.

నాణ్యతకు కొలమానం ఎలా?

గతంలో మిర్చియార్డులో ఒక లేబొరేటరీ ఉండేది. అక్కడ రైతులు ఎవరైనా మిర్చిని తీసుకొస్తే రంగు, సైజు వంటివి పరీక్షించి సర్టిఫికేట్ ఇచ్చేవారు. దాంతో వ్యాపారులు ఆ సర్టిఫికేట్ ఆధారంగా ధర అధికంగా చెల్లించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఏ కోశాన కనిపించడం లేదు. అసలు రైతులు తీసుకొస్తున్న నాణ్యతని కొలమానం చేసే వారెవరూ లేరు. దాంతో వ్యాపారులు చెప్పిన మాటే వినాల్సిన పరిస్థితి ఏర్పడింది.


గ్రిడ్ అనుసంధానంపై.. అధ్యయనం

(5వ పేజీ తరువాయి)

కానున్నారు. వాటర్ గ్రిడ్‌కు తుదిరూపు ఇవ్వనున్నారు. పల్లెల కోసం వాటర్ గ్రిడ్ చేపట్టగా దీనిని పట్టణాలకు అనుసంధానం చేస్తుండటంతో పథక వ్యయ అంచనాలను మళ్లీ రూపొందిస్తున్నారు. ఈ నివేదికలను ప్రభుత్వానికి అందిస్తారు. సీఎం నారా చంద్రబాబు వాటర్ గ్రిడ్‌పై ఇంజనీర్లతో రానున్న వారంలో సమీక్షించనున్నట్లు అధికారులు తెలిపారు.

నిలిచిన పనులకూ అంచనాలు

మున్సిపల్ పట్టణాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆయా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇక పల్నాడు జిల్లాలోనూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకానికీ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల చేయలేదు. ఈ పథకాన్ని అటకెక్కించింది. ఈ పరిస్థితుల్లో అటు అమృత్, ఇటు వాటర్‌గ్రిడ్ పథకాల్లో నిలిచిపోయిన పనులు తిరిగి చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం వ్యయ అంచనాలను రూపొందించింది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాలిటీలలో నిలిచిపోయిన పనులు చేపట్టేందుకు తాజాగా డీపీఆర్‌లను రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ ఆమోదించింది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వం, మున్సిపాల్టీలు దామాషా ప్రకారం నిధులు సమకూర్చనున్నాయి. రూ.783.39 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి. ఈ పనులు అమృత్ నిధులతో చేపడతారు. అయితే అమృత్ పనులను వాటర్ గ్రిడ్‌కు అనుసంధానం చేసి అటు పల్లెల్లో, ఇటు మున్సిపల్ పట్టణాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించి ఆ దిశగా అధ్యయనానికి అధికారులను ఆదేశించింది. సాగర్ నుంచి ఏ ప్రాంతానికి ఎంత సామర్థ్యం కలిగిన పైపులైన్లు అవసరమో అధికారులు నిర్ధారిస్తారు.



సాగర్ నుంచి కుడి కాలువకు నీటి సరఫరా

అమృత్.. జలజీవన్ మిషన్ నిధులు అందుబాటులో..

వాటర్ గ్రిడ్‌కు అమృత్ 2.0 జలజీవన్ మిషన్ పథకం నుంచి నిధులు సమకూరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలకు పెద్దపీట వేస్తోంది. జలజీవన్‌ను 2028 వరకు పొడిగించింది. మున్సిపాల్టీలకు అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. పట్టణాల్లో అమృత్ కింద రూ.783.39 కోట్లతో డీపీఆర్‌లు సిద్ధం చేశారు. ప్రతి మున్సిపాల్టీలో నీటి పథకాలను అభివృద్ధి చేయాల్సి ఉండగా వాటర్ గ్రిడ్ వల్ల వ్యయం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నిధులను వాటర్ గ్రిడ్‌కు మళ్లించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాటర్ గ్రిడ్‌తో పట్టణాలు, పల్లెల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

గ్రూపు-2 పరీక్ష... పకడ్బందీగా నిర్వహించాలి

● జేసీ భార్గవ తేజ

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు గ్రూప్-2 సర్వీసెస్(నోటిఫికేషన్ నం. 11/2023) ఉద్యోగాల నియామకానికి సంబంధించిన మెయిన్స్ పరీక్షని పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షల కో-ఆర్డినేటింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవ తేజ ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలితో కలిసి పరీక్షల లైజను ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రూపు-2 మెయిన్స్ పరీక్ష ఈ నెల 23వ తేదీ(ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు(పేపర్-1), మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు(పేపర్-2) పరీక్ష జరుగుతుందన్నారు. జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మొత్తం 9,277 మంది అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు. జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాలకు సీనియర్ జిల్లా అధికారులను లైజను ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. ప్రతి అధికారిని తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ చీఫ్ సూపరింటెండెంట్, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణ సజావుగా జరిపించేందుకు తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఈ నెల 21వ తేదీన మరోసారి ఏపీపీఎస్సీ అధికారులతో పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజను ఆఫీసర్లు, పోలీసు, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.



కలెక్టరేట్‌లో గ్రూపు-2 పరీక్షల నిర్వహణపై లైజన్ అధికారులతో సమావేశమైన జేసీ భార్గవ తేజ

ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయాలి

● పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ పార్వతి

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్ని మరింత బలోపేతం చేసేలా ఉపాధ్యాయులు పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ పీ పార్వతి సూచించారు. శనివారం పాతబస్టాండు వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్ సమావేశంలో ఆమె మాట్లాడారు. గుంటూరు జిల్లాలో 64 క్లస్టర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు గ్రేడింగ్ ఇవ్వడంతోపాటు వారి నైపుణ్యాలను విశ్లేషిస్తామని వివరించారు. పాఠశాలల్లో సకాలంలో సిలబస్ పూర్తిచేయడం, కష్టమైన చాప్టర్స్ బోధన మరింత సమగ్రంగా వివరించడం, పాఠ్యప్రణాళిక, వినూత్నబోధనా పద్ధతుల్ని తీసుకుస్తామన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతోపాటు వారిలో నైపుణ్యాలు పెంపొందించేలా కృషి చేస్తామన్నారు. డీఈవో సీవీ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయాల్సిన సమష్టిబాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ నోడల్ ఆఫీసర్లు అబ్దుల్ ఖుద్దూస్, ఎండీ ఖాసీం, హెచ్ఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ పార్వతి

హైకోర్టు ఏజీపీగా నంద నాగ రవిశంకర్ నియామకం



గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం వాసి ముప్పాళ్ళ నంద నాగ రవిశంకర్‌ను హైకోర్టు ఏజీపీగా నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు న్యాయవాది ముప్పాళ్ళ నంద నాగ రవిశంకర్‌ను ఏజీపీగా నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏజీపీ రవిశంకర్ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు రవిశంకర్‌కు శుభాకాంక్షలు చెప్పారు.

ఎన్నికల డ్యూటీ ఉద్యోగులకు.. శివరాత్రి లేనట్లే

- 26న మహా శివరాత్రి పర్వదినం
- ఇదే రోజున డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రి పంపిణీ

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పండగ ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినం అయినప్పటికీ ఆ రోజున కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికల విధులు నిర్వహించాల్సిన సిబ్బందికి వర్కింగ్ డేనే. ఇందుకు కారణం శివరాత్రి పండగ మరుసటి రోజునే పోలింగ్ తేదీ కావడం. దీని దృష్ట్యా ముందురోజునే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఉదయాన్నే అధికారులు, సిబ్బంది చేరుకుని పోలింగ్ సామాగ్రిని తీసుకొని వారికి కేటాయించిన రూట్లలో బూత్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వేల మంది ఉద్యోగులకు పండగ సెలవుదినం ఈ సారి లేనట్లే. దీంతో వారంతా అసంతృప్తికి గురౌతున్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27వ తేదీన గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ కారణంగా ముందురోజు ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల కల్లా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు, బందోబస్తులో పాల్గొనే పోలీసు సిబ్బంది, నోడల్ అధికారులు గుంటూరు నగరంలోని ఏసీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు రావాలి. అక్కడ ఏర్పాటు చేసే కౌంటర్ల వద్ద పోలింగ్ సామాగ్రిని తీసుకుని బస్సుల్లో రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని అక్కడే బస చేయాలి. 26వ తేదీనే ఈ సంవత్సరం మహా శివరాత్రి పర్వదినం వచ్చింది. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం అంతగా పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో తమకు శివరాత్రి పండగ లేనట్లేనని డ్యూటీలు పడిన వారిలో చాలామంది అసంతృప్తికి లోనౌతున్నారు.

పోలింగ్ విధులకు గుంటూరులో 1867 మంది అధికారులు, సిబ్బంది

ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 483 పోలింగ్ బూత్‌లున్నాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే 185మంది పీవోలు, 185 మంది ఏపీవోలు, 379 మంది ఓపీవోలు, 178 మంది మైక్రో అబ్జర్వర్లు, 26 మంది సెక్టోరల్, మరో 26 మంది రూట్ ఆఫీసర్లు ఉన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు 888 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. మొత్తంగా 1867 మంది గుంటూరు జిల్లాలో ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రం

- 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో చీపుర్లు పట్టిన అధికారులు
- చెత్తా, చెదారానికి మోక్షం

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ ప్రాంగణం మొత్తాన్ని స్వచ్ఛ ప్రదేశంగా మారుద్దామని ఉద్యోగులతో జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవ తేజ ప్రతిజ్ఞ చేయించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో ఉద్యోగులతో కలిసి జేసీ శ్రమదానం నిర్వహించారు. కలెక్టరేట్‌లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని ఎత్తి డంపర్‌బిన్‌లలో పోసి బయటకు తరలించారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నెలలో ప్రతి మూడో శనివారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహణకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే ఆ రోజు వరకు నిరీక్షించకుండా కలెక్టరేట్‌లో ఎక్కడ పడితే అక్కడ చెత్తని పడేయకుండా ఉద్యోగులు, సందర్శకులు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. డస్టుబిన్‌లలోనే చెత్తని వేయాలన్నారు. దీనివలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు, మత్స్య శాఖ డీడీ గాలిదేముడు, డీపీవో సాయికుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీందర్, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఉప సంచాలకులు వందనం, కలెక్టరేట్ సెక్షన్ సూపరిండెంట్‌లు, అధికారులు పాల్గొన్నారు.



జడ్పీలో చీపురుతో చెత్త పోగు చేస్తున్న సీఈవో జ్యోతి బసు తదితరులు



కలెక్టరేట్‌లో శ్రమదానం నిర్వహిస్తున్న జేసీ భార్గవ తేజ, డీఆర్‌వో ఖాజావలి

జడ్పీలో...

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పుణ్యామా అని ప్రభుత్వ కార్యాలయాలు బాగుపడుతున్నాయి. ప్రతి నెల మూడో శనివారం రోజున అధికారులు చీపుర్లు పట్టుకోవటంతో కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారానికి మోక్షం కలుగుతుంది. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో వి.జ్యోతిబసు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. సీఈవోతోపాటు ఆయా సెక్షన్ల సూపరింటెండెంట్లు పారిశుధ్య పనుల్లో భాగస్వాములయ్యారు. జిల్లా పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్, సెక్షన్ల సూపరింటెండెంట్లు పూర్ణ చంద్రారెడ్డి, మల్లేశ్వరరావు, పీఆర్ యూనియన్ రాష్ట్ర నేత డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డివిజన్ ప్రత్తిపాడు కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో డీఈ జె.భానుప్రకాష్, సీనియర్ అసిస్టెంట్‌లు ఎం. ప్రశాంతి, గుంటుపల్లి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ ఏఎస్ చక్రవర్తి, జేటీవో పీఎస్వీఎస్ ఎస్.ప్రసాద్, పి.శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

పోషణ.. అంతంతే

(5వ పేజీ తరువాయి)

సిబ్బంది కేంద్రంలో ఉన్న చిన్నారుల సంఖ్య, కొత్తగా చేరినవారి సంఖ్య ఆధారంగా 45 రోజులకు సరిపడా ఇండెంట్ ఇచ్చేవారు. అలా 15 రోజుల సరుకులు అదనంగా ఉండడంతో కొత్తగా చేరిన వారికి చేరిన రోజు నుంచే పోషణ అందేది. ఆ పరిస్థితి ఇప్పుడు లేకుండాపోయింది.

● నెలాఖరుకు పాలు..

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా మొదటి వారంలో లబ్ధిదారులకు సరుకులు అందిస్తున్నారు. పాలు మాత్రం నెలాఖరు వరకూ రావడం లేదు. అన్ని సరుకులతోపాటు పాలు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రతి నెలా గుడ్ల సంఖ్య తగ్గుతోంది. గుడ్ల ధరల్లో వచ్చే మార్పును బట్టి గుడ్ల సరఫరా జరుగుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాంట్రాక్టు సంస్థ ధర, రవాణా వ్యయంను బట్టి గుడ్ల సంఖ్యను తగ్గిస్తోందని సిబ్బంది చెబుతున్నారు. ధర పెరిగిన ప్రతి సందర్భంలో గుడ్ల సంఖ్య తగ్గిపోతోందని, ఆ కారణంగా వచ్చిన వాటినే అందరికీ సరిపెడుతున్నామని చెబుతున్నారు.

యాప్‌లను బట్టే ఇండెంట్..

ప్రభుత్వం నిర్వహిస్తున్న యాప్‌లలో నమోదైన వారి సంఖ్య ఆధారంగా ఇండెంట్ ఇస్తున్నాం. నమోదు కానివారికి సరుకులు రావు. అంగన్వాడీ సిబ్బంది ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. వారు సక్రమంగా నమోదు చేస్తే అందరికీ సరుకులు వస్తాయి. సిబ్బంది యాప్‌లను సక్రమంగా నిర్వహించాలి.

-కేవీఎస్.విజయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ, గుంటూరు

ప్లాస్టిక్ రహిత విశ్వవిద్యాలయంగా ఏఎన్‌యూ

పెదకాకాని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు పర్యవేక్షణలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వర్సిటీ స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర నోడల్ ఆఫీసర్ ఆచార్య వి.దివ్య తేజో మూర్తి ఎన్ఎస్ఎస్ వలంటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత విశ్వవిద్యాలయంగా యూనివర్సిటీని తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సీహెచ్. రవికుమార్, డాక్టర్ సీహెచ్. ఉమాశంకర్, డాక్టర్ పి., యుగంధర్ రెడ్డి, 300 మంది వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం వలంటీర్లను ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఇన్‌చార్జి ఓఎస్డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ రవికుమార్ వలంటీర్లను అభినందించారు.



వర్సిటీలో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

చర్మకారుల అభ్యున్నతికి మంత్రి లోకేశ్ కృషి

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఏపీలో చర్మకారుల అభ్యున్నతికి మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఏపీ చర్మకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుల్లా రాజారావు అన్నారు. తెనాలి రోడ్డులోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాలతోపాటు ఫుట్‌వేర్ రంగాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ ఇటీవల తైపేయి ఎకనమిక్ అండ్ కల్చరల్ సెంటర్ ప్రతినిధులతో చర్చలు జరపడంపై హర్షం వ్యక్తం చేశారు. మాదిగలు ఎక్కువగా ఉన్న మంగళగిరిలో లెదర్ పార్కు, చెప్పుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బుల్లా రాజు, బి.కింగ్, పొట్లపింజర రాజశేఖర్, వేమవరపు రమేష్, కనపాల ప్రభాకర్, పినపాటి గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. భద్రావతి, భావనారుషి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలో ఉన్న శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి కల్యాణ మహోత్సవం శనివారం ఉదయం నేత్రపర్వంగా సాగింది. నాంచారమ్మ ప్రాంగణంలో తొలిసారిగా భారీ ఎత్తున భావనారుషి స్వామి కల్యాణం నిర్వహించడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో పురోహితులు వేద మంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టాన్ని వైభవోపేతంగా జరిపించారు. పలువురు దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, శ్రీమార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షుడు జొన్నాదుల బాబూశివప్రసాద్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. పద్మశాలీయ బహూత్తమ సంఘం పట్టణ అధ్యక్షుడు చింతకింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, ఉపాధ్యక్షుడు గుత్తికొండ ధనుంజయరావు, సహాయ కార్యదర్శులు రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం 5 గంటల నుంచి పులి వాహనంపై స్వామి గ్రామోత్సవం ప్రారంభమైంది.

రూ.10వేలు జరిమానా..

ఫిరంగిపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురం పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ బీ రవీంద్రబాబు శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని నరసరావుపేట రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

గంజాయి కేసులో పాత నిందితుడి అరెస్టు

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో నాలుగేళ్ల నుంచి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ కల్యాణ్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణపరిధిలోని మార్కెట్ సెంటర్‌కు చెందిన కట్టా వెంకటరత్తయ్యపై గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో కేసు నమోదైంది. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న రత్తయ్యను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు సీఐ కల్యాణ్ రాజు తెలిపారు. ఎస్ఐ ఖాజావలి, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకం

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని మంగళగిరి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి లక్ష్మీ కుమారి అన్నారు. మంగళగిరి ఇందిరానగర్‌లోని వీజే డిగ్రీ కళాశాలలో శనివారం ఓటు హక్కు ప్రాధాన్యం, ఎన్నికల నిర్వహణ, శాసన మండలి ఎన్నికల ప్రక్రియను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, మంగళగిరి తహసీల్దారు కే దినేష్ రాఘవేంద్ర, వీజే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆగివున్న కంటెయినర్‌ను ఢీకొన్న బైక్

● ముగ్గురికి గాయాలు

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఆగివున్న కంటెయినర్‌ను బైక్ ఢీకొనడంతో ముగ్గురు కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం ఒంగోలులోని మంగమ్మకాలేజీ సమీపంలో జరిగింది. గుంటూరు జిల్లా కాకుమాను మండలం డీకేపాలెంకు చెందిన తిరువీధుల వీరాస్వామి, ఆయన భార్య దుర్గాభవాని, కుమార్తె లహరి బైక్ పై కొండపి మండలం అనకర్లపూడిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఒంగోలులో ఆగివున్న కంటెయినర్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాగా క్షతగాత్రులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. దుర్గాభవాని పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు తరలిస్తున్నారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోరాట యోధుడు ధర్మభిక్షం

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడిన గొప్ప యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ గీత పనివార్ల సంఘం వ్యవస్థాపకుడు ధర్మభిక్షం జయంతి సభ కంచర్ల కాశయ్య అధ్యక్షతన శనివారం పాతమంగళగిరిలోని సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు.

ఆలపాటిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

● పట్టభద్రులకు కూటమి నేతల విజ్ఞప్తి

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు. ఆలపాటికి మద్దతుగా శనివారం పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. ఆలపాటిరాజాకు మొదటి ప్రాధాన్య ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, జొన్నాదుల బాలకృష్ణ, గోసాల రాఘవ, పేరం శ్రీనివాసరావు, బిట్రా నాగరాజు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, జనసేన నేతలు తోట దుర్గారావు, మన్నూరి శివగణపతి, ఆర్బేలు దుర్గాప్రసాద్, బండారు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో షేక్ రియాజ్, మహమ్మద్ ఇబ్రహీం, షేక్ జిలానీ, షేక్ అమీర్, రజాక్, 24వ వార్డులో గుంటి నాగరాజు, వూట్ల శ్రీమన్నారాయణ, తుమ్మా మోహనరంగా, గంజి చంద్రశేఖర్, దామర్ల చంద్రం, మంద్రు రాంబాబు, వెలుగోటి అన్నపూర్ణ, ఆకురాతి జయలక్ష్మి, నవులూరులో వేమూరి మైనర్‌బాబు, రుద్రు కోటేశ్వరరావు, తదితరులు ఆలపాటిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న టీడీపీ నాయకులు

● **దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి):** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా దుగ్గిరాల టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం దళితవాడలో శనివారం సాయంత్రం ప్రారంభించారు. రాష్ట్రవాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు వల్లూరు నరసింహారావు, ఉన్నం ఝాన్సీరాణి, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్ష తదితరులు పాల్గొన్నారు.

● **పెదనందిపాడు (ఆంధ్రజ్యోతి):** ఆలపాటి రాజాకు మద్దతుగా శనివారం పెదనందిపాడులో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. స్థానిక లయన్స్ మాంటిస్సోరీ, శ్రీనివాసా, శ్రీనారాయణ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు కార్యదర్శి మోపర్తి చెంచయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు భీమినేని రవి, అశోకా పాఠశాల డైరెక్టర్ పోపూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● **వట్టిచెరుకూరు (ఆంధ్రజ్యోతి):** ఆలపాటికి తొలి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ భీమినేని కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఈదుబాటి శివయ్య తదితర నేతలు శనివారం జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులను కలసి విజ్ఞప్తి చేశారు.

● **ఫిరంగిపురం (ఆంధ్రజ్యోతి):** ఉద్యోగులు, నిరుద్యోగులకు ఆశా కిరణంగా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ఉండనున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు అన్నారు. శనివారం ఫిరంగిపురంలో ఇంటింటికి తిరిగి రాజాను గెలిపించాలని పట్టభద్రులను కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ నరసింహారావు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

పరిసరాల శుభ్రతతో స్వచ్ఛ సమాజం

● గృహ హానికర వ్యర్థాలపై అవగాహన

● స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీలు, ప్రతిజ్ఞ

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, గృహ హానికర వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కే శకుంతల మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్త, హానికర వ్యర్థాలను మూడు రంగుల ప్లాస్టిక్ బిన్నుల్లో సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ అంజనా జేమ్స్, కార్యదర్శి దివ్యకుమారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. టిప్పర్ల బజారులోని కేకే మున్సిపల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు షేక్ దరియావలి, ఉపాధ్యాయులు విద్యార్థులతో స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞ చేయించారు.



స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేస్తున్న ఎంటీఎంసీ అధికారులు, సిబ్బంది

● **మంగళగిరి (ఆంధ్రజ్యోతి):** పేపరు రహిత పాలనతో ప్రకృతిని కాపాడుకోవాలని చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు ఎ.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం మంగళగిరిలోని చేనేత జౌళిశాఖ కమిషనర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మురళీకృష్ణ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సంయుక్త సంచాలకులు కే.కన్నబాబు, ఉపసంచాలకులు బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● **దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి):** ప్రజల్లో పర్యావరణం.. పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకై ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని దుగ్గిరాల, చిలువూరులలో నిర్వహించారు. ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి, పారిశుధ్య సిబ్బందికి దుస్తులను అందించారు. అనంతరం గ్రామంలో తడి, పొడిచెత్త, హానికరమైన చెత్త వేరుచేయుట గురించి తెలియజేసే ప్లకార్డుల చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో విద్యార్థులు, అధికారులచే స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఏపీఎం, ఈవోపీఆర్డీ, కార్యదర్శి, పారిశుధ్య సిబ్బంది, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాల బాధ్యత ప్రతిఒక్కరిది

● ఎంపీడీవో శివపార్వతి

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ గ్రామాల బాధ్యత ప్రతి ఒక్కరిదని, మన ఆరోగ్యం బాగుండాలంటే మన గ్రామం బాగుండాలని ప్రత్తిపాడు ఎంపీడీవో శివపార్వతి అన్నారు. మండలపరిధిలోని తుమ్మలపాలెంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో బాగంగా గ్రామస్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చెత్తను వేరుచేసే పద్ధతులను వివరించారు. మిట్టపల్లి కళాశాల విద్యార్థులతో గ్రామంలో మానవహారం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవికుమార్, పంచాయతీ సెక్రటరీ ఖాజా, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ డీ శ్రీనివాసరావు, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

● **కాకుమాను (ఆంధ్రజ్యోతి):** పరిసరాల శుభ్రత కోసం ప్రతి రోజు కొంత సమయాన్ని కేటాయించాలని తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పరిసరాలను సిబ్బందితో కలసి శుభ్రం చేశారు. అనంతరం డస్ట్‌బిన్‌లు పంపిణీ చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రణతి, ఆర్ఐ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. కొండపాటూరులో ఎంపీడీవో యుగకీర్తి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాకుమానులో ఎంఈవో కెన్నడీ, విజయ్‌భాస్కరరావు, సర్పంచ్ శివకుమారి, కార్యదర్శి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



పెదనందిడులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ శంకర్‌బాబు, విద్యార్థులు

● **పెదనందిపాడు (ఆంధ్రజ్యోతి):** గ్రామాల్లోని ప్రజలు ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ, చెత్త నుంచి సంపద సృష్టి, పరిసరాల శుభ్రత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని తహసీల్దార్ శంకర్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంఈవో ముద్దన శ్రీనివాసరావు, ఆర్ఐ సాహితీ మోహన్, పలుశాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

● డీఎల్‌పీవో కందిమళ్ల శ్రీనివాసరావు

తాడికొండ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని పరిసరా లను శుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో కందిమళ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రతి మూడో శనివారం చేపట్టిన స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో డీఎల్‌పీవో పాల్గొన్నారు. మండలపరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బంది కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్త, చెదారాన్ని శుభ్రం చేశారు. పొన్నెకల్లు, లాం గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమతావాణి, ఈవోపీఆర్డీ సాయిలీల, పంచాయతీ కార్యదర్శులు అరుణ్‌కుమార్, వలీ, సచివాలయ సిబ్బంది, విద్యారులు పాల్గొన్నారు.

● **మేడికొండూరు (ఆంధ్రజ్యోతి):** పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ ఎం హరిబాబు సూచించారు. పేరేచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పూర్ణ శంకర్రావు, వీఆర్వో జాన్ డికెన్స్, పాఠశాల ఉపాధ్యాయులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● తుళ్లూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) పరిసరాల శుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యానికి రక్షణ ఉంటుందని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ అన్నారు. ఎన్టీఆర్ సుజల పథకం వద్ద మొక్కలు నాటారు. ఎంపీడీవో శిల్పా ఇంటికి పొడిచెత్త, తడి చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరి శ్రీనివాసరావు, విద్యార్థులు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బబిత సభ్యులు, పాల్గొన్నారు.



తడి, పొడి చెత్తలను వేరు వేరు చేస్తున్న డీఎల్‌పీవో కందిమళ్ల శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ సాయిలీల

● **ఫిరంగిపురం (ఆంధ్రజ్యోతి):** ఫిరంగిపురంలోని వసంతనగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జే ప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ సీహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆశాలు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ మనందరి భాధ్యత

● శాఖమూరులో పోక్సోపై అవగాహన

తుళ్లూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎం బబిత అన్నారు. శనివారం శాఖమూరులో వీఐటీ యూనివర్శిటీ లా విద్యార్థులు ఇంటింటికి తిరిగి పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం టీంలు గా విడిపోయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సభలో బబిత మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ - ఇన్- చీఫ్‌జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిలహరి సూచనల మేరకు బాలలపై జరుగుతున్న లైంగిక నేరాలపై అవగాహన కల్పించటకు కార్యక్రమం నిర్వహించారన్నారు. చిన్నారులకు చెడు స్పర్శ మంచి స్పర్శ గురించి అవగాహన కల్పించటం అవసరమన్నారు. వీరి రక్షణకోసం బాలలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం(పీవోసీఎస్‌వో) పోక్సో వచ్చిందని, ఎవరైనా ఈ తరహా నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని బబిత వివరించారు. గుంటూరు జడ్పీ డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి అమర రంగేశ్వరరావు, వీఐటీ కళాశాల ప్రిన్సిపాల్ చెక్కా బెనర్జీ ప్రసంగించారు. కార్యక్రమంలో తుళ్లూరు ఎంపీడీవో కె.శిల్పా, ఎస్ఐ బాబూరావు, లీగల్ ఏఐడీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ అండ్ ప్రొఫెసర్ మాళవిక, ఈవోపీఆర్డీ పంచాయతీ సెక్రటరి పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రాష్ట్ర న్యాయ సేవాధికార కార్యదర్శి బబిత, ఇతర అధికారులు

పంచాయతీల్లో మోడల్ స్కూల్‌కు ప్రతిపాదనలు చేయాలి

● పాఠశాల విద్యా కార్యదర్శి కోనశశిధర్

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు జడ్పీ హైస్కూల్, వింజనంపాడు హైస్కూల్లో శనివారం కాంప్లెక్స్ నందు మండలంలోని ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశం ఆన్‌లైన్ ద్వారా జరిగింది. ఈ సందర్భంగా టీచర్స్‌కు పలు సూచనలు చేస్తూ ప్రతి పంచాయతీలో ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదన చేయాలని పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు. అలాగే పాఠశాల విద్యా కమిషనర్ విజయ రామరాజు మాట్లాడుతూ సీ, డీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులను ఎడాప్ట్ చేసుకొని వారిని పైగ్రేడుకు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని, కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొని సమయాన్ని వినియోగించుకోవాలని, బోధన మెరుగుపరుచుకునేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. ఆయా కాంప్లెక్స్ సమావేశాల్లో ఎంఈవో - 1 సత్యనారాయణ మూర్తి, ఎంఈవో - 2 నిర్మల, వింజనంపాడు కాంప్లెక్స్ హెచ్‌ఎం ఝాన్సీరాణి, వట్టిచెరుకూరు కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవి, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో 2025 టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ విడుదల

మేడికొండూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలం గుండ్లపాలెంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో 2025 టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న టాలెంట్‌ను వెలికితీయడానికి, అలాగే వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న పరిజ్ఞానాన్ని వెలికితీయడానికి ఏర్పాటు చేసే ఈ టెక్నికల్ ఫెస్ట్ మార్చి 7, 8తేదీల్లో తమ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. ఫెస్ట్ కన్వీనర్‌గా డేటా సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ కోటేశ్వరరావు వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, కళాశాల ఏవో బండారు సీతారామయ్య, అధ్యాపకులు రాము, నాగేశ్వరావు, కేఎస్ఆర్, సౌజన్య తదితరులతో పాటు బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అమెరికా అబ్బాయికి ఫిరంగిపురం అమ్మాయితో వివాహం

మేడికొండూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): అబ్బాయిది అమెరికా.. అమ్మాయిది ఫిరంగిపురం వారిద్దరూ ఒక్కటయ్యారు. వధువు క్రిస్టియన్ కావడంతో వివాహం ఫిరంగిపురం చర్చిలో శనివారం వివాహం జరిగింది. వేడుకలు పేరేచర్లలోని రవీంద్ర హోటల్‌లో ఏర్పాటు చేశారు. వేడుకల్లో వరుడు అమెరికన్ కావడంతో వారి బంధువులు సందడి చేశారు. ఫిరంగిపురం గ్రామానికి చెందిన శానం జోజప్ప, సుమలత దంపతుల ఏకైక కుమార్తె శాంతి సఫల ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడ మెక్‌గ్రాత్ నికోలస్ ట్రాయ్ అనే అబ్బాయిని ప్రేమించింది. కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో పెళ్లికి అంగీకరించారు. అందులో భాగంగా వధువు ఇండియాలో పెళ్లి చేసుకుందామని కోరడంతో అందుకు సమ్మతించిన వరుడు తమ తల్లిదండ్రులు, బంధువులతో కలసి వారం క్రితం ఫిరంగిపురం వచ్చారు. ఇక్కడి ఆచారాల ప్రకారం శనివారం వివాహం చేసుకున్నారు.



అమెరికా అబ్బాయితో ఫిరంగిపురం అమ్మాయి పెళ్లిసందడి

బండారుపల్లి మేజర్ కాల్వకు సాగర్ జలాలు



బండారుపల్లి మేజర్ కాల్వల్లో నీటిని పరిశీలిస్తున్న ఎన్ఎస్‌పీ అధికారులు

ఎఫెక్ట్

తాడికొండ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): సాగర్ జలాలు చివరి భూములకు అందక పంటలు ఎండిపోయే దుస్థితికి రావటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేయటంతో ఈనెల 3వ తేదీన ఆంధ్ర జ్యోతిలో సాగర్ జలాల కోసం ఎదురుచూపు వార్తకు స్పందిస్తు నాగార్జున సాగర్ కాలువ అధికారులు శుక్రవారం రాత్రి సాగర్ జలాలను బండారుపల్లి మేజర్ కాల్వకు సంవృద్ధిగా విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా సాగర్ జలాలు చివరి భూములకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బండారుపల్లి మేజర్ కాల్వ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గుంటుపల్లి మధుసూదనరావు మాట్లాడుతూ మిర్చి, మొక్కజొన్న రైతులు సాగర్ జలాలపై అధారపడి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే నీళ్లు రాకపోతే మిర్చి పంట పూర్తిగా ఎండి పోతుందన్నారు. రైతులకు సంవృద్ధిగా సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం సాగర్ జలాలు బండారుపల్లి మేజర్ కాల్వలకు ఏమేరకు చేరుకున్నాయే అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ ఎం మురళీధర్, డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ కవిత, ఎన్ఎస్‌పీ స్టాఫ్ ప్రసన్నాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను జాగృతం చేసిన సంత్ సేవాలాల్

● మంత్రి నారా లోకేశ్

మంగళగిరి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను ఉద్బోధించారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి మంత్రి లోకేశ్ నివాళి అర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు.



సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి నారా లోకేశ్

గిరిజనుల్లో పేదరిక నిర్మూలనకు టీడీపీ కృషి

దుగ్గిరాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో సమగ్రప్రణాళికతో రాష్ట్రంలోని గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు టీడీపీ కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు అన్నారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతిని దుగ్గిరాలలోని రైలుపేటలో రిక్షా కార్మికసంఘం ఆధ్వర్యంలో సుగాలీలు శనివారం ఘనంగా నిర్వహించారు.

ప్రజా సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తా

● పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు అన్నారు. మంగళగిరి పట్టణంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో శనివారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్, ప్రజాసంఘాల నేతలు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, వి.ప్రసాద్, యు.రాజశేఖర్, టీ.ఆంజనేయులు, పాశం రామారావు, డి.మాలకొండయ్య, ఎస్.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

● **తాడేపల్లి టౌన్ (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న లక్షా 20వేల మంది టీచర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్, సీబీఎస్‌సీ పాఠశాలల్లోని టీచర్లను శనివారం కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు, యూటీఎఫ్ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

డ్రాపవుట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎంఈవో



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

కాకుమాను(చిన్నలింగాయపాలెం); ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): బడిబయట పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంఈవో కెన్నడీ అన్నారు. మండలపరిధిలోని చిన్నలింగాయపాలెంలో శనివారం ఇన్‌చార్జి హెచ్‌ఎం నాగరాజు అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో కెన్నడీ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరం నుంచి పాఠశాల ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పని చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో -2 కేవీ భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాకుమాను స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు ఈవూరి శ్రీనివాస్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ లక్ష్యాలు, అంశాలను వివరించారు.



స్వచ్ఛ తెనాలి సాధిద్దామని ప్రమాణం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంహెచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల తదితరులు

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

స్వచ్ఛ తెనాలి అందరి బాధ్యత

● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ తెనాలి అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోర్స్-రిసోర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతలకు ప్రాధాన్యమిస్తూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ తెనాలి సాధనలో ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం పలు వార్డులలో సోర్స్ - రిసోర్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, ఎంహెచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక చెంచుపేటలోని జేఎంజే మహిళ కళాశాలలో స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ అముల్ మేరి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని సూచించారు. విద్యార్థులకు మూడుబుట్టల విధానంపై అవగాన కలిగించారు. అనంతరం విద్యార్థినిలతో కళాశాల ఆవరణలోని చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణసుజాత, డాక్టర్ కె నిర్మలజ్యోతి పాల్గొన్నారు.

జీతం డబ్బులిస్తానంటూ కిడ్నాప్

● ఆపై దాడిచేసి.. చంపుతామంటూ బెదిరింపులు

● పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన బాధితుడు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): జీతం డబ్బులిస్తానని పలిపించి, అనంతరం బందించి, కొట్టి చంపుతామని బెదిరించారని ఓ వ్యక్తి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనక సబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని నందులపేటకు చెందిన మణిదీప్ హైదరాబాదులో ఒక కార్యాలయాన్ని నిర్వహిస్తున్నాడు. అందులో పనిచేసేందుకు పెద్దాపురంకు చెందిన సతీష్‌ను ఆఫీస్‌బాయ్‌గా ఉద్యోగంలోకి తీసుకున్నా డు. సతీష్‌కి రెండు నెలల నుంచి జీతం చెల్లించక పోవడంతో యజమాని మణిదీప్‌ను ప్రశ్నించాడు. శుక్రవారం తెనాలి వస్తే జీతం డబ్బులిస్తానని మణిదీప్ సతీష్‌కి చెప్పాడు. దీంతో తెనాలి వచ్చిన సతీష్‌ను మణిదీప్ అతని మిత్రులు ముగ్గురు కలసి ఒక గదిలో బంధించారు. అనంతరం అతడిపై దాడి చేసి చంపుతామని బెదిరించారు. వారి చెర నుంచి తప్పించుకున్న సతీష్ త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించి తనపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసాడు. బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించాలి



ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కొల్లిపర, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శనివారం కొల్లిపరలో టీడీపీ నాయకు లు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లో పట్టభద్రులు, ఉద్యోగులను కలిసి మొదటి ప్రాధాన్య ఓటును ఆలపాటికి వేసి గెలిపించాలనికోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, నీటిసంఘ ఉపాధ్యక్షుడు ఆరిమండ శివనాగమల్లేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు విజయం కోసం ప్రచారం

కొల్లిపర, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు అని, అతనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. శనివారం కొల్లిపరలో సీఐటీయూ, రైతుసంఘ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను, ఉద్యోగస్తులను కలిసి లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఎ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు..

తెనాలి రూరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కేఎస్ లక్ష్మణరావును భారీ మెజార్టీతో గెలింపించాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలువురు ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగులకు అండగా నిలిచే వ్యక్తి లక్ష్మణరావని, ఆయనను గెలిపించుకోవడం ద్వారా హక్కులను కాపాడుకోవచ్చని వివరించారు. సమావేశంలో పలువురు సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కొల్లిపర, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి గంగాధరరావు అన్నారు. శనివారం కొల్లిపర జడ్పీ హైస్కూల్లో పోషణ్‌భీ.. పడాయిభీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యామిని అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

చెంచుపేట ఓవర్ బ్రిడ్జిపై వెలగని లైట్లు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక చెంచుపేట పాత బస్టాండ్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఏర్పాటుచేసిన కొన్ని లైట్లు గత కొంత కాలంగా మరమ్మతులకు గురై వెలగడంలేదు. ప్రతిరోజు కొన్ని వందల మంది ఓవర్ బ్రిడ్జి మీదగా చెంచుపేటకు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రిపూట లైట్లు వెలగక చీకటిలో ఫుట్‌పాత్‌లపై ప్రయాణించే పాదచారులు వాటిపై ఉన్న గుంతల బారినపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లైట్లకు మరమ్మతులు చేసి బ్రిడ్జిపై లైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కోర్టు నుంచి హామీదారు పరారీ

తెనాలి క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్ నుంచి రుణం తీసుకున్న వ్యక్తి కనిపించకపోవడంతో ఆ రుణం పొందటానికి హామీగా ఉన్న వ్యక్తిని కోర్టుకు హాజరు పరుస్తున్న సమయంలో సిబ్బంది కన్నుగప్పి హామీదారు పరారైన సంఘటన శనివారం తెనాలి కోర్టు ప్రాంగణంలో జరిగింది. వన్‌టౌన్ ఎస్ఐ సుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్స్‌లో ఓ వ్యక్తి రూ.3.63 లక్షల రుణం పొందాడు. అది సకాలంలో చెల్లించకపోవడంతో హామీదారుడైన స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన గరికా మల్లయ్యను కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్ర శనివారం న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టడానికి తీసుకువచ్చారు. ఈ కేసుకు సంబంధించి పత్రాలు, క్లర్కు సర్దుకుంటుండగా అక్కడ సిబ్బంది కన్నుగప్పి నిందితుడు మల్లయ్య కోర్టు ప్రాంగణం నుంచి పరారయ్యాడు. దీనిపై 11వ అదనపు జిల్లా జడ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సకల జనుల శ్రేయస్సే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి ● మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

పొన్నూరుటౌన్(చేబ్రోలు) ఫిబ్రవరి 15: సకల జనుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చేబ్రోలు మండలం నారాకోడూరులో శనివారం జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఆలపాటి రాజేంద్రప్రసాదుకి ఓటు వేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి, వైసీపీ పాలకులు అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులను మోసం చేయడమే కాకుండా జీవో నెం 117తో విద్యా వ్యవస్థకు భంగం కలిగించారని ఆరోపించారు. ఉపాధ్యాయులను అన్నివిధాలా మోసం చేశారని, ఘన చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. నియోజకవర్గంలోని పట్టభద్రులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నేతృత్వంలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, కూటమి నేతలు మన్నవ సుబ్బారావు, షైలా వెంకట రామరాజు, వెలగా పవన్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి దేవినేని తదితరులు

పచ్చలతాటిపర్రు గ్రామంలో ..

మండలంలోని పచ్చలతాటిపర్రులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఆలపాటిని ఆశీర్వదించాలి

● ఆదోని ఎమ్మెల్సీ బీటీనాయుడు

తెనాలి రూరల్, (ఆంధ్రజ్యోతి): ప్రతి క్షణం ప్రజల శ్రేయస్సును కాంక్షించే మంచి మనిషి ఆలపాటిని ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో పట్టభద్రులు ఆశీర్వదించాలని ఆదోని ఎమ్మెల్సీ తెనాలి నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బీటీనాయుడు అన్నారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా నిలిచే మంచి నాయకుడని ప్రతి ఒక్కరూ ప్రథమ ఓటు వేసి ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరిముల్లా, పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, మహ్మద్ ఖుద్దుస్, జొన్నాదుల మహేష్, రావి చిన్ని, మంగమూరి హరిప్రసాద్, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నం పిన్నారావు పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో బీటీనాయుడు, హరిప్రసాద్, మహేష్ తదితరులు



మైనార్టీ నాయకులతో కలిసి ప్రచారానికి వెళుతున్న స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్

ఆలపాటిని గెలిపించుకుందాం..

స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్

తెనాలి రూరల్, (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులందరు తమ తొలి ప్రాధాన్య ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను వేసి గెలిపించుకోవాలని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన మైనార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజల మనిషిగా పేరుగాంచారని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు అండగా నిలిచి వారికి మంచి జరిగేలా చూస్తారని, ఆయనను పట్టభద్రులందూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కూటమి ముస్లిం నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

● కృష్ణా, గుంటూరు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను తెనాలి నియోజవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని టీడీపీ లీగల్ సెల్ నాయకుడు ఎం. మల్లికార్జున రావు అన్నారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో లీగల్ సెల్ టీడీపీ నాయకులతో విలేకరులతో సమావేశం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను పట్టభద్రులందరూ ఆదరించి ప్రథమ ప్రాధాన్య ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఆలపాటి గెలవాలంటూ ప్రార్థనలు

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించాలంటూ శనివారం మండలంలోని కొలకలూరు ప్రార్థనా మందిరంలో కూటమి శ్రేణులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పట్టభద్రులకు కరపత్రాలను పంపిణీ చేసి ఆలపాటికి ప్రథమ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి.శ్రీనివాసులు

తెనాలి క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కోర్టు ప్రాంగణంలో మార్చి 8న జరిగే లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి.శ్రీనివాసులు కోరారు. శనివారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. న్యాయాధికారి మాట్లాడుతూ ఆర్థిక వివాదాలు, మోటారు వాహన ప్రమాదాలు, బ్యాంకు సంబంధిత వివాదాలు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చున్నారు.



న్యాయవాదుల సమావేశంలో న్యాయాధికారి శ్రీనివాసులు

ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపిద్దాం

ఎంపీడీవో అత్తోట దీప్తి



గుడివాడలో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న దీప్తి, వైవీడీప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామాన్ని స్వచ్ఛతవైపు నడిపిద్దామని ఎంపీడీవో అత్తోట దీప్తి అన్నారు. శనివారం మండలంలోని నందివెలుగులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివ కార్యక్రమం ద్వారా గ్రామంలో పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని కంపోస్ట్ తయారి కేంద్రాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల ఇంటా, బయట వచ్చె చెత్తను మూడు బుట్టల విధానంద్వారా నింపి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులకు, సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే స్వచ్ఛ గ్రామంగా గుడివాడను తీర్చిదిద్దుకోగలమని ఆమె తెలిపారు. ఈవోపీఆర్డీ వైవీడీ ప్రసాద్, గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల పవన్‌కుమార్, అధికారులు అనూష, మండల కోఆర్డినేటర్ దివ్య, మండల పరిషత్ కార్యాలయ పలు విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.7 లక్షల విలువైన గంజాయి పట్టివేత

తెనాలి క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా రవాణా అవుతున్న రూ.7 లక్షల విలువైన గంజాయిని తెనాలి రైల్వే పోలీసులు శనివారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. పూరి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి రవాణా అవుతుందని ముందస్తు సమాచారంతో తెనాలి రైల్వే పోలీసులు అలర్ట్ అయ్యారు. సాయంత్రం 4 గంటల సమయంలో 17479 నంబరు పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్ 3వ నంబరు ప్లాట్‌ఫారంపై ఆగగానే ఒక్కసారిగా రైల్వే పోలీసు బోగిల్లోకి ప్రవేశించి తనిఖీలు నిర్వహించారు. ఎ వన్ బోగిలోని బెర్త్ నంబర్లు 7, 8, 9, 10ల వద్ద అనుమానాస్పదంగా ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా అందులో గంజాయి ఉంది. మొత్తం 23 కిలోలుగా గుర్తించారు. దీనివిలువ బహిరంగ మార్కెట్‌లో రూ.7లక్షలకు పైగా ఉంటుందని, ఈ గంజాయి విశాఖ నుంచి తిరుపతికి తరలించబోతున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నుంచి తెనాలి వరకు రైల్వేస్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని రైల్వే సీఐ శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడ ఎస్ఆర్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, గుంటూరు రైల్వే డీఎస్పీ పి.అక్కేశ్వరరావు అందించి సూచనల మేరకు ప్రత్యేక నిఘా బృందాలతో గంజాయి పట్టుకున్నారు. ఈ పట్టివేతలో జీఆర్‌పీ ఎస్ఐ జి.వెంకటాద్రి, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ శ్రీనివాస్, రైల్వే పోలీసు, తహసీల్దార్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే అధికారులు స్వాధీనం చేసుకున్న గంజాయి

పెనుగొండ క్షేత్ర పీఠాధిపతికి ఘన స్వాగతం



మహాగణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించిన ప్రజ్ఞానంద సరస్వతి, శ్రీ విద్యాపీఠం, ట్రస్ట్ సభ్యులు తదితరులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత వాసవీ పెనుగొండ దేవాల ట్రస్ట్ పీఠాధిపతిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామిజీ) శనివారం మొదటిసారిగా తెనాలి వచ్చిన సందర్భంగా విద్యాపీఠం, శ్రీసాలిగ్రామమఠం ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా వీఎస్ఆర్ కళాశాల వద్ద గల మహాగణపతి విగ్రహానికి ప్రజ్ఞానంద సరస్వతి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంపై గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠం చేరుకున్నారు. అక్కడ వాసవీ అమ్మవారి విశిష్టతను ప్రవచనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు నంబూరు వెంకట కృష్ణమూర్తి, కార్యదర్శి రావూరి సుబ్బారావు, సలహా మండలి చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, సాంస్కృతిక విభాగ చైర్మన్ గడ్డిపాటి శ్రీనివాసరావు, ముద్దాభక్తుని రమణయ్య, గోపు రామకృష్ణ, రాజేశ్వరావు, పెనుగొండ వెంకటేశ్వరావు, కోన నాగేశ్వరావు, లోకనాధం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలి



స్వచ్ఛతా సేవ ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

పొన్నూరుటౌన్, చేబ్రోలు, ఫిబ్రవరి 15: ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా యాజమాన్య సంస్థ పీడీ వడ్డే శంకర్ అన్నారు. మండలంలోని వేజెండ్లలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీడీ శంకర్ గ్రామంలో అమలవుతున్న స్వచ్ఛతా పనుల గురించి ఆరా తీశారు. గృహాల నుంచి వచ్చే వ్యర్థాలు, నీటి నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు ఎంపీడీవో ఉమాదేవి చేతులమీదగా పీపీఈ కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి శరణు వేణుగోపాలరావు, హౌసింగ్ ఏఈ ఓబుల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ జీ ప్రసాదరావు పాల్గొన్నారు. పొన్నూరులో ఆర్టీసీ డిపోలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపో మేనేజర్ టీ అజితకుమార్‌సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

ఆలయంలో స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర

పెదకాకాని, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం చేపట్టిన స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెదకాకాని మల్లేశ్వర దేవస్థానంలోని సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాలు శుభ్రం చేసినట్లు ఆలయ ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు, కార్యాలయసిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

పిల్లలకు తల్లిదండ్రులే తొలి గురువులు..



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 15: పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంలో తల్లిదండ్రులదే కీలకపాత్ర అని, చిన్నారులకు తొలి గురువులు తల్లిదండ్రులేనని వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ వేద హైస్కూల్, సాయి ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థులకు 'లక్ష్యాన్ని ఎంచుకో, లక్ష్యాన్ని చేరుకో' అనే అంశంపై వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యూష సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ టీవీ, సోషల్ మీడియాకు చిన్నారులతో పాటు పెద్దలు దూరంగా ఉండాలన్నారు. ఎక్కువ సమయాన్ని పిల్లలతో గడపాలని, వారిలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, మానవతా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలు, పాఠశాలల్లో క్లీన్ అండ్ గ్రీన్



కళాశాల ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో పలు కళాశాలల్లో, పాఠశాలల్లో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలా 3వ శనివారం పాఠశాల ఒకపూట నిర్వహించి అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులు, ఆవరణను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల ఆవరణ శుభ్రం చేసి తరగతి గదుల్లో ఉన్న బూజును దులిపారు. జేఎంజే మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ షైనీ, వైస్ ప్రిన్సిపాల్ అమూల్ మేరి, నిర్మలజ్యోతి, అరుణసుజాత పర్యవేక్షించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

దెందులూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని రైలు బండి నుంచి జారిపడి 42 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ సుమాన్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామానికి చెందిన చెల్లంచర్ల మేరయ్యగా గుర్తించినట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున రైలు బండి నుంచి జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.